RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM  KARIMNAGAR  VOLUME:18  ISSUE:34  FRIDAY,JUNE 15,2026  PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం  కరీంనగర్  సంపుటి :18  సంచిక :34  శుక్రవారం, జూలై 3, 2026, పేజీలు -12  వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఆదివాసీల ప్రగతికి అదనపు తోడ్పాటు అందించాలి



- సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన గిరిజన ఎమ్మెల్యేల బృందం..
- అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు, ఐటీడీఏల బలోపేతానికి విజ్ఞప్తి..

తెలంగాణ పత్రిక జూలై 2 : రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, గిరిజన సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర సచివాలయం వేదికగా ఒక కీలక సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన శాసనసభ్యుల బృందం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. మిగతా2లో

## స్పీడ్ పోస్టులో గంజాయి దందా 2

## ఆర్థిక ఇంధన భద్రత కోసం సమష్టిగా కృషిచేయాలని భారత్ జపాన్ నిర్ణయించాయి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఇందుకోసం ఉమ్మడిగా రోడ్ మ్యాప్ ను రూపొందిం చాయి. దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా...రక్షణ, ఆర్థిక భద్రత, కృత్రిమ మేధస్సు, ఇంధన రంగాల్లో ఇరుదేశాల మధ్య, పలు ఒప్పందాలు కుదిరాయి. సైనిక పరికరాలను సంయుక్తంగా అభివృద్ధి చేయాలని అవగాహనకు వచ్చాయి.

## తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్.. పోలీసుల అదుపులో హరీశ్ రావు



గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పుల అంశాలపై చర్చించేందుకు గన్‌పార్క్‌కు బయల్దేరిన బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును తెలంగాణ భవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 2

- గన్‌పార్క్‌కు వెళ్తుండగా తెలంగాణ భవన్ వద్ద హరీశ్‌రావును అడ్డుకున్న పోలీసులు
- బీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్తత
- కారు దిగి నడుచుకుంటూ వెళ్లే ప్రయత్నం చేసిన హరీశ్‌రావును అదుపులోకి తీసుకున్న పోలీసులు
- గురుకులాల అవినీతి, రాష్ట్ర అప్పులపై చర్చకు మంత్రులు సవాల్

## బోడుప్పల్‌లో భూ పోరాటం.. కల్వకుంట్ల కవిత అరెస్ట్



2

- తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్
- ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని ఆరోపణ
- కవితతో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

## టీచర్లకూ మధ్యాహ్న భోజనం




- ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు మధ్యాహ్న భోజనం
- భోజన నాణ్యత, పర్యవేక్షణ పెంచడమే లక్ష్యం
- తెలంగాణ ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం

తెలంగాణ పత్రిక : ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు అందజేసే భోజనం నాణ్యతను పెంచడంతో పాటు, పర్యవేక్షణను మెరుగుపరిచి జవాబుదారీతనాన్ని పటిష్ఠం చేసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పీఎం-పోషణ్ (మధ్యాహ్న భోజనం) పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా అదే భోజనాన్ని స్వీకరించడం వల్ల ఆహార పరిశుభ్రత, పోషక విలువలు మరింత మిగతా2లో



12

## మంచు లింగ దర్శనానికి వేళాయె..

### అమర్‌నాథుడి దర్శనం కోసం బయలు దేరిన మొదటి బృందం

## డీజీపీ ఆఫీస్ డీఎస్పీ ఇంట్లో ఏసీబీ కలకలం

### భారీగా బంగారం, వెండి, విదేశీ మద్యం సీజ్!



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ మహానగరంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు మరోసారి భారీ సోదాలతో విరుచుకు పడ్డారు. తెలంగాణ డీజీపీ కార్యాలయంలోని కంప్యూటర్స్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న భీమ్ రెడ్డి లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారం, ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో రంగంలోకి దిగారుహైదరాబాద్ మిగతా2లో

## సౌదీలో తెలంగాణ కార్మికుడి కన్నీటి గాథ..


- సౌదీలో 12 ఏళ్లుగా చిక్కుకున్న తెలంగాణ వాసి మృతి 12
- గుండెపోటుతో కన్నుమూసిన రాజన్న సిరిసిల్ల జిల్లా వాసి దాసు
- స్వచ్ఛంద సంస్థల కృషితో హైదరాబాద్‌కు చేరిన మృతదేహం
- సరైన పత్రాలు లేకపోవడంతో స్వదేశానికి రాలేకపోయిన దాసు

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్.. కొనసాగుతున్న జోరు

- హెచ్ఎండీఏ మోకిల ప్లాట్ల వేలంలో రికార్డ్ స్థాయి ధరలు
- ఈ-వేలం ద్వారా ప్రభుత్వానికి 231 కోట్ల పైగా ఆదాయం
- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టి
- కొత్త ప్రాజెక్టులు భారీగా పెరుగుతున్నా, అమ్మకాలు స్వల్పంగానే వృద్ధి
- మెట్రో టేకోవర్, విస్తరణపై అధ్యయనానికి ఎస్‌బీఐ క్యాప్స్ నియామకం

2





విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్స్, ఏఐ శిక్షణ

## భారతదేశానికే ఆదర్శం కాబోతోంది తెలంగాణ

తెలంగాణ పత్రిక :రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. అమెజాన్ భాగస్వామ్యంతో ప్రభు త్వ పాఠశాలల్లో , కం ప్యూటేషనల్ థింకింగ్ కోర్సులు ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఇందు కుగాను రాష్ట్రవ్యాప్తంగా 28,000 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చింది. మిగతా2లో



## 'మీ అవినీతిని మాకు అంటించాలని చూస్తున్నారా'

### బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్

హైదరాబాద్, జులై 2: మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారా అంటూ మండిపడ్డారు. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. 'గన్‌పార్క్ దగ్గర 2లో

# ఆదివాసీల ప్రగతికి అదనపు తోడ్పాటు అందించండి

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధి, గిరిజన సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర సచివాలయం వేదికగా ఒక కీలక సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన శాసన సభ్యుల బృందం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని పెండింగ్ సమస్యలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేలు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.

**-వినతిపత్రం ముఖ్యాంశాలు-**

**అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు..**

ఏజెన్సీ ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో గృహనిర్మాణ అవసరాలు ఎక్కువగా ఉన్నందున, ప్రతి నియోజకవర్గానికి అదనంగా మరో 2,000 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు.

**పోడు భూములకు పట్టాలు - గిరి జల వికాసం..**

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అర్హులైన గిరిజనుల పోడు భూములకు తక్షణమే పట్టాలు పంపిణీ చేయాలని, దాంతో పాటు గిరిజన రైతులకు సాగు నీరు అందించేలా 'ఇందిర గిరి జల వికాసం' పథకాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఆశ్రమ పాఠశాలల అప్‌గ్రేడేషన్..**

గిరిజన విద్యార్థులకు ఉన్నత చదువులను చేరువ చేసే క్రమంలో రాష్ట్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. ఐటీడీఏల బలోపేతం.. ఏజెన్సీ ప్రాంతాల్లో పరిపాలనను, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత వేగంగా చేర్చడానికి వీలుగా ఐటీడీఏ లను ఆర్థికంగా, పరిపాలనాపరంగా మరింత బలోపేతం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమావేశంలో మంత్రి సీతక్క , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఉన్నారు.గిరిజన ఎమ్మెల్యేలు తమప్రాంతాల సమస్యలను సీఎంకు వివరిస్తున్న సమయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ కూడా ఈ సమావేశంలో పాల్గొని, ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనే అంశంపై సానుకూలంగా చర్చించారు. గిరిజన ప్రాంతాల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి, నివేదికలోని అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# స్పీడ్ పోస్టులో గంజాయి దందా

భారత తపాలా శాఖకు చెందిన స్పీడ్ పోస్ట్ సేవలను అడ్డంపెట్టుకుని దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న భారీ అంతరాష్ట్ర ముఠా గుట్టును హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) అధికారులు రట్టు చేశారు. ఝార్ఖండ్ కేంద్రంగా సాగుతున్న ఈ నెట్‌వర్క్‌కు చెందిన ప్రధాన సూత్రధారిని అరెస్ట్ చేయడంతో పాటు, హైదరాబాద్‌లో గంజాయి కొనుగోలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, ఝార్ఖండ్‌లోని గిరిడ్ జిల్లాకు చెందిన సత్యం మిశ్రా ఈ ముఠాను నడుపుతున్నాడు. స్థానికంగా లభించే గంజాయిని సేకరించి, 'ఔషధాలు' అని తప్పుడు డిక్లరేషన్‌తో పార్శిళ్లలో ప్యాక్ చేసి, స్పీడ్ పోస్ట్ ద్వారా దేశంలోని 21 రాష్ట్రాలకు పంపేవాడు. వాట్సాప్, సోషల్ మీడియా వేదికల ద్వారా ఆర్డర్లు తీసుకుంటూ, యూపీఐ ద్వారా నగదు స్వీకరించేవాడు. ఈ అక్రమ వ్యాపారం ద్వారా రోజుకు రూ. 1 లక్ష, నెలకు రూ. 30 నుంచి 35 లక్షల వరకు సంపాదిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా వార్షిక టర్నోవర్ సుమారు రూ. 4 నుంచి 5 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ముఠాలో సత్యం మిశ్రా సోదరుడు శుభం మిశ్రాతో పాటు మరికొందరు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఝార్ఖండ్ నుంచి పంపిన కొన్ని పార్శిళ్లను హైదరాబాద్‌లో అధికారులు అడ్డుకోవడంతో ఈ అక్రమ దందా వెలుగులోకి వచ్చింది. నగరంలో పార్శిళ్లు అందుకున్న సుశాంత్ వ్యాస్, లడ్డూ అనే ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారి నుంచి రెండు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై గుడిమల్కాపూర్, ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ ఘటన పోస్టల్ సర్వీసుల్లోని భద్రతా లోపాలను ఎత్తిచూపుతోందని, పార్శిళ్లకు తప్పనిసరిగా స్కానింగ్ ప్రక్రియను అమలు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తెలిపారు. డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ నేతృత్వంలోని 22 మంది సభ్యుల బృందం ఈ ఆపరేషన్‌ను అత్యంత చాకచక్యంగా పూర్తి చేసింది.

# 'మీ అవినీతిని మాకు అంటించాలని చూస్తున్నారా'.. బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్

గురువారం మీడియాతో మాట్లాడుతూ.. టెండర్ల విలువకంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారా అంటూ మండిపడ్డారు. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. 'గన్‌పార్క్ దగ్గర మా మంత్రులు గంట సేపు వేచి చూశారు. మీరు తెలంగాణ భవన్‌లో చిట్‌చాట్ పేర్లతో టైమ్ పాస్ చేశారు. మీ గూండాగిరికి భయపడే వాళ్లం కాదు. మీరు ఇలాగే వ్యవహరిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు' అంటూ వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ అహంకారం, దొరల పోకడతో ప్రజలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ నేతల తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తెలంగాణను ఎలా కొల్లగొట్టారో అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి వివరించారని తెలిపారు. ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికలకు రావాలని మతిభ్రమించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఐదేళ్లకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్..

గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పుల అంశాలపై చర్చించేందుకు గన్‌పార్క్‌కు బయల్దేరిన బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును తెలంగాణ భవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చర్చకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు. వాహనాన్ని నిలిపివేయడంతో హరీశ్‌రావు కాలినడకన గన్‌పార్క్‌కు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ తొక్కిసలాటలో హరీశ్‌రావు కిందపడిపోయారు. అనంతరం పోలీసులు ఆయన్ను, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. తమ నేతను అడ్డుకోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్.. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌లకు సవాల్ విసిరారు. గన్‌పార్క్ వద్ద తాము సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. దీన్ని స్వీకరించిన హరీశ్‌రావు, తామే అక్కడికి వస్తున్నామని చెప్పారు. చర్చ నుంచి పారిపోవద్దని మంత్రులకు సవాల్ విసురుతూ తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే అనుమతి లేకపోవడంతో పోలీసులు ఆయన్ను గన్‌పార్క్‌కు వెళ్లనీయకుండా అదుపులోకి తీసుకున్నారు.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్.. కొనసాగుతున్న జోరు

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం తన జోరును కొనసాగిస్తోంది. ఒకవైపు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రీమియం ప్లాట్ల వేలాలు, మరోవైపు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఈ రంగానికి కొత్త ఊపునిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ మెట్రోపా లిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) మోకిలలో నిర్వహించిన ప్లాట్ల ఈ-వేలం విజయవంతం కావడం మార్కెట్లోని సానుకూల ధోరణికి అద్దం పడుతోంది. మోకిల ఫేజ్-3లో భాగంగా 100 నివాస ప్లాట్లకు హెచ్ఎండీఏ నిర్వహించిన ఈ-వేలానికి అద్భుతమైన స్పందన లభించింది. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి ?231.65 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. గజానికి కనీస ధర 50,000గా నిర్ణయించగా, గరిష్ఠంగా ఒక ప్లాటు గజానికి 1,09,500 పలికింది. సగటున గజం ధర 75,640గా నమోదైంది. బంజారాహిల్స్ వంటి అత్యంత ఖరీదైన ప్రాంతాల్లోనూ ప్లాట్ల వేలానికి హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేయడం, పెట్టుబడిదారుల్లో ఉన్న బలమైన విశ్వాసాన్ని సూచిస్తోంది.

**మెట్రో విస్తరణపై కీలక అడుగులు**

ఒకవైపు ప్రభుత్వం ప్రీమియం భూముల అమ్మకాల ద్వారా నిధులు సమీకరిస్తుండగా, మరోవైపు నగరంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1 టేకోవర్, ఫేజ్-2 విస్తరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కీలక నిర్ణయం తీసుకున్నాయి. దీనిపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ఎస్‌బీఐ క్యాపిటల్ మార్కెట్స్ (ఎస్‌బీఐ క్యాప్స్)ను కన్సల్టెంట్‌గా నియమించాయి. "ఎస్‌బీఐ క్యాప్స్ సంస్థ మెట్రో రైల్ ఫేజ్-1 వాల్యుయేషన్, ఫేజ్-2 విస్తరణ, ఇతర సంబంధిత అంశాలపై సమగ్ర అధ్యయనం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తదుపరి చర్యలు తీసుకుంటాయి," అని ముఖ్యమంత్రి కార్యాలయం గతంలోనే స్పష్టం చేసింది. ఈ పరిణామం నగర కనెక్టివిటీని మరింత మెరుగుపరచి, రియల్ ఎస్టేట్ అభివృద్ధికి దోహదపడనుంది.

**ఆసక్తికరంగా మారిన మార్కెట్ తీరు**

కోకాపేట్, రాయదుర్గం, నార్సింగి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మోకిల వంటి పశ్చిమ కారిడార్ ప్రాంతాల్లో మార్కెట్ కార్యకలాపాలు చురుగ్గా ఉన్నాయి. అయితే, ఏప్రిల్-జూన్ త్రైమాసిక గణాంకాలు ఆసక్తికరమైన చిత్రాన్ని చూపిస్తున్నాయి. దేశంలోని ప్రధాన నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో కొత్త గృహ ప్రాజెక్టుల సరఫరా 53 శాతం పెరిగింది. కానీ, అదే సమయంలో ఇళ్ల అమ్మకాలు కేవలం 2 శాతం మాత్రమే వృద్ధి చెందాయి. కొత్త ప్రాజెక్టులు భారీగా వస్తున్నప్పటికీ, అమ్ముడుకాని ఫ్లాట్ల సంఖ్య పెరగడం ఒక సవాలుగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 80,000కు పైగా యూనిట్లు అమ్ముడుపోకుండా ఉన్నాయని అంచనా. ఈ నేపథ్యంలో, కొనుగోలుదారులు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణ రెరా నిబంధనలు, ప్రాజెక్టుల పారదర్శకత కొనుగోలుదారులకు భరోసా ఇస్తున్నాయి. కమర్షియల్ విభాగంలో కూడా ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌లు, కో-వర్కింగ్ సెంటర్లకు డిమాండ్ బలంగా ఉంది. మొత్తం మీద, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రభుత్వ వ్యూహాత్మక అడుగులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పుణ్యమా అని నిలకడగా వృద్ధి చెందుతున్నప్పటికీ, కొనుగోలుదారులు తమ అవసరాలకు తగిన ప్రాజెక్టులను జాగ్రత్తగా ఎంచుకుంటున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం... టీచర్లకూ మధ్యాహ్న భోజనం

ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేయాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థులకు అందజేసే భోజనం నాణ్యతను పెంచడంతో పాటు, పర్యవేక్షణను మెరుగుపరిచి జవాబుదారీతనాన్ని పటిష్ఠం చేసేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పీఎం-పోషణ్ (మధ్యాహ్న భోజనం) పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోంది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా అదే భోజనాన్ని స్వీకరించడం వల్ల ఆహార పరిశుభ్రత, పోషక విలువలు మరింత మెరుగవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఉపాధ్యాయుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఫలితంగా ఈ పథకం మరింత సమర్థవంతంగా అమలవుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

## బోడుప్పల్‌లో భూ పోరాటం..

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## భారతదేశానికే ఆదర్శం కాబోతోంది తెలంగాణ

అలాగే విద్యార్థులకు ఉచితంగా 2,000 ల్యాప్‌టాప్‌ల ఇచ్చేందుకు సిద్ధమైంది. తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. సాంకేతిక ప్రపంచంలో దూసుకుపోతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఇకపై ప్రభుత్వ స్కూళ్ల క్లాస్‌రూమ్‌లలోకి తీసుకువస్తోంది. గ్లోబల్ టెక్ దిగ్గజం అమెజాన్ భాగస్వామ్యంతో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఒక వినూత్న ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీని ద్వారా 6వ తరగతి నుంచి 9వ తరగతి చదువుతున్న సుమారు 10 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతి ఏటా ఉచితంగా ఏఐ అక్షరాస్యత, కంప్యూటేషనల్ థింకింగ్ కోర్సులను బోధించనున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా, ప్రభుత్వ విద్యార్థులను భవిష్యత్తు సాంకేతికతకు సిద్ధం చేయడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కోసం స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(రాజజు=ు) ప్రత్యేకంగా ఒక ఏఐ పాఠ్యప్రణాళికను రూపొందించింది. నాన్‌ప్రాఫిట్ ఆర్గనైజేషన్ పిజామ్ ఫౌండేషన్ సహకారంతో కోడ్‌మిత్ర అనే ఎడ్‌టెక్ ప్లాట్‌ఫారమ్ ద్వారా విద్యార్థులకు ఈ డిజిటల్ పాఠాలు అందుబాటులో ఉంటాయి. ప్రతి విద్యార్థికి ఏడాదికి 25 గంటల పాటు ప్రత్యేక ఏఐ శిక్షణ లభిస్తుంది. ఇందులో భాగంగా సమస్యలను సులభంగా పరిష్కరించడం, డేటా ప్యాటర్న్లు గుర్తించడం, నిజజీవితంలో ఏఐ అప్లికేషన్ల వాడకం వంటి అంశాలపై ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తారు. ఈ డిజిటల్ విద్యా విప్లవాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 28,000 మందికి పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు విద్యాశాఖ ప్రత్యేక శిక్షణ ఇచ్చింది.కేవలం పాఠాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు అమెజాన్ సంస్థ భారీగా డిజిటల్ పరికరాలను సమకూరుస్తోంది. రాష్ట్రంలోని 93 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు 152 అర్బన్ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు కలిపి దాదాపు 2,000కు పైగా ల్యాప్‌టాప్‌లను ఉచితంగా అందజేస్తున్నారు. దీనివల్ల కంప్యూటర్లు అందుబాటులో లేని పేద విద్యార్థులకు కూడా సాంకేతికతపై పట్టు సాధించే అవకాశం లభిస్తుంది. దేశంలోనే ఇంత భారీ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల సిలబస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను చేర్చిన తొలి రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ నిలిచింది. డిజిటల్ విభజనను తగ్గించి, ప్రభుత్వ స్కూల్ పిల్లలను గ్లోబల్ లీడర్లుగా మార్చే ఈ ప్రయత్నంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## డీజీపీ ఆఫీస్ డీఎస్పీ ఇంట్లో ఏసీబీ కలకలం..

ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో రంగంలోకి దిగారుహైదరాబాద్ మహానగరంలో అవినీతి నిరోధక శాఖ (ూజదీ) అధికారులు మరోసారి భారీ సోదాలతో విరుచుకుపడ్డారు. తెలంగాణ డీజీపీ కార్యాలయంలోని కంప్యూటర్స్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న భీమ్ రెడ్డి లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే నమ్మదగిన సమాచారం, ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో రంగంలోకి దిగారుహైదరాబాద్ నగరంలోని తారామతి బారామతి ప్రాంతంలో ఉన్న భీమ్ రెడ్డి లగ్జరీ విల్లాతో పాటు, ఆయనకు సంబంధించిన సన్నిహితులు, బంధువుల ఇళ్లే లక్ష్యంగా సుమారు పది ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. గురువారం (జూలై 02) ఉదయం నుంచే ప్రత్యేక బృందాలు ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. ఇప్పటివరకు జరిగిన సోదాల్లో భీమ్ రెడ్డి నివాసం నుండి భారీగా అక్రమ ఆస్తులను అధికారులు గుర్తించారు. ఆయన ఇంట్లో పెద్ద ఎత్తున బంగారు, వెండి ఆభరణాలతో పాటు వెండి బిందెలను కూడా ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఇంట్లో నిల్వ ఉంచిన భారీ మొత్తంలో విదేశీ మద్యం బాటిళ్లను సైతం అధికారులు కనుగొన్నారు. పలు కీలకమైన ల్యాండ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్న అధికారులు, వాటి విలువను లెక్కగట్టే పనిలో పడ్డారు. సోదాలు ఇంకా కొనసాగుతుండటంతో, భీమ్ రెడ్డి అక్రమాస్తుల విలువ మరిన్ని కోట్ల రూపాయల్లో తేలే అవకాశం ఉందని ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటన పోలీస్ శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది.

# ఆటో,టాటా మ్యాజిక్ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**-పాల్గొన్న పట్టణ సీఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్.**

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 2**

జగిత్యాల జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్,ఆదేశాల మేరకు,అదనపు సూపరింటెం డెంట్ ఆఫ్ పోలీస్ చేతన్ నితిన్, డిప్యూటీ సూపరి ంటెండెంట్ ఆఫ్ పోలీస్ పురుషోత్తం రెడ్డి సూచనల మేరకు జగిత్యాల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో పాఠశాల విద్యార్థులను రవాణా చేసే ఆటో రిక్షా,టాటా మ్యాజిక్ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది ఆటో,టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.కరుణాకర్ ట్రాఫిక్ నియమాలు,రోడ్డు భద్రతా నిబంధనలు,పాఠశాల విద్యార్థుల సురక్షిత రవాణాపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాల్లో అనుమతించిన సీటింగ్ సామర్థ్యానికి మించి



విద్యార్థులను ఎక్కించరాదని, పిల్లలను ఫుట్‌బోర్డు, వాహనం తలుపు వద్ద లేదా వాహనం వెలుపల కూర్చోనివ్వరాదని, పిల్లలు సురక్షితంగా కూర్చున్న తర్వాతే వాహనాన్ని నడపాలని సూచించారు.నిర్ణీత వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, విద్యార్థులను సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఎక్కించడం,దించడం,వాహనాల బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు, హారన్ తదితరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. డ్రైవింగ్




లైసెన్స్,రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్ వంటి అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, ట్రాఫిక్ సంకేతాలు మరియు ట్రాఫిక్ పోలీసుల సూచనలను పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో, పాఠశాలల పరిసరాల్లో,రద్దీ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచిస్తూ, పాఠశాల విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రతి డ్రైవర్ యొక్క తొలి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ బి.మల్లేష్ ,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, ఆటో రిక్షా,టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు

# ఏఐ టెక్నాలజీతో ఉజ్వల భవిష్యత్తు జిల్లా విద్యాధికారి రాము

**జగిత్యాల జులై 02 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి**

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాధికారి రాము అన్నారు ఈరోజు స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో తెలంగాణ ప్రభుత్వ, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి “అక్క--అన్న ఏఐ మెంటర్స్” కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భవిష్యత్తు ప్రపంచం మొత్తం కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ -- ఏఐ) ఆధారంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఏఐ, కోడింగ్, కంప్యూటర్ నైపుణ్యాలను తప్పనిసరిగా నేర్చుకోవాలని, ఇవి భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి వినూత్న కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్ కేఎన్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ,పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించేందుకు తెలంగాణ



ప్రభుత్వం, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ చేపట్టిన అక్క--అన్న ఏఐ మెంటర్స్ కార్యక్రమం ఎంతో దూరదృష్టితో కూడుకున్నదని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా 70 ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశపెడుతున్నామని అన్నారు. నోడల్ అధికారి డా.సాయి మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఏఐ కోడింగ్ డిజిటల్ టెక్నాలజీలో నైపుణ్యాలను పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు అక్క--అన్న ఏఐ మెంటర్లుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కోడింగ్ ప్రాథమిక అంశాలు, ఏఐ వినియోగం,డిజిటల్



సాంకేతిక పరిజ్ఞానం గురించి అవగాహన కల్పించారు.కంప్యూటర్ ద్వారా కోడింగ్ డెమోలను ప్రదర్శించి, ఏఐ ఆధారిత అనువర్తనాలను సరళంగా వివరించారు. పాఠశాల విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, జిల్లా అకాడమిక్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి,ఎన్‌సీసీ అధికారి డా పి.రాజు, అక్క--అన్న ఏఐ మెంటర్స్ జిల్లా నోడల్ అధికారి కె. శ్రీనివాస్,పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు, సూర్యప్రకాశ్,శ్రీనివాస్,కళాశాల అధ్యాపకులు,అక్క--అన్న ఏఐ మెంటర్స్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల దోపిడీకి అడ్డుకట్ట వేయాలి

**-ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**-మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆందోళన**

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 02,(తెలంగాణ పత్రిక)**

విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల, తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతున్న ప్రైవేటు పాఠశాలల దోపిడీని ప్రభుత్వం వెంటనే అరికట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శేరిలింగంపల్లి మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం నాయకులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి సంఘం మండల కార్యదర్శి ముత్తన్నగారి శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. నిరసనలో పాల్గొన్న వారు నినాదాలు చేస్తూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి మాట్లాడుతూ, ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను సేవగా కాకుండా లాభార్జన సాధనంగా మార్చుకున్నాయని విమర్శించారు. ఫీజులు, పుస్తకాలు, దుస్తులు, ఇతర విద్యా సామగ్రి పేరుతో తల్లిదండ్రుల నుంచి భారీ మొత్తాలు వసూలు చేయడం అన్యాయమని అన్నారు. ఒకవైపు కుటుం బాలు ఆర్థిక ఇబ్బం దులతో సతమతమ వుతుంటే, మరోవైపు ప్రైవే టు పాఠశాలలు నిర్బంధ వసూళ్లతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నాయని ఆరోపిం చారు. ప్రభుత్వం విద్యార్థులు, తల్లిదండ్రుల ఫిర్యాదు లను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య అనేది ప్రతి చిన్నారికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, దానిని వ్యాపార వస్తువుగా మార్చడం సమాజానికి హానికరమని పేర్కొన్నారు .ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి కూడా ఆందోళ నకరంగా ఉందని ఆయన అన్నారు. అనేక పాఠ శాలల్లో తగిన తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, కూర్చునే బెంచీలు, విద్యుత్ సదుపా యం వంటి కనీస వసతులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయక పోతే సామాన్య కుటుంబాల పిల్లలు నష్టపోతారని హెచ్చరించారు. ముఖ్యంగా మియా పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు చాలా కాలంగా కొనసాగుతున్నాయని, వాటిని వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు అందుబా టులోకి తీసుకురావాలని కోరారు. నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని తెలిపారు. విద్యాశాఖ అధికార లు తమ బాధ్యతను గుర్తించి విద్యార్థులు, తల్లిదం డ్రుల



సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని, ప్రైవేటు పాఠశాలలపై తరచూ తనిఖీలు నిర్వహించి అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు అరుణ్ శ్రీరామ్, దుర్గాప్రసాద్, గణేష్, రిషిక్, వివేక్, రాజేష్, సన్నీతో పాటు విద్యార్థి నాయకులు, కార్యక ర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల విద్యా శాఖ అధికారికి సమర్పించి, తక్షణ చర్యలు తీసుకో వాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడ ీని అరికట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను బలో పేతం చేసినప్పుడే ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు కల్పించగలమని, విద్యా వ్యవస్థపై ప్రజ ల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య నాయకులు స్పష్టం చేశారు..

# రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు జూలై 10 వరకు పొడిగింపు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్

**పెద్దపల్లి,ప్రతినిధి జూలై 02 ( తెలంగాణ పత్రిక )**

జిల్లాలోని రామగుండం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ), ఏటీసీలలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల గడువును జూలై 10 వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి శిక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామగుండం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ పి. శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.?ఇంతవరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ?8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని?, https://iti.telangana.gov.in వెబ్సైట్ ద్వారా జూలై 10 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని,అభ్యర్థులు తమ ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ వంటి అన్ని సర్టిఫికేట్‌లను స్పష్టంగా స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలని ఆధార్‌లో పేరు పుట్టిన తేదీ ఎస్ఎస్‌సీ మెమో ప్రకారం ఉండాలని సూచించారు. ?ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్‌మన్ సివిల్, కోపా, ?ఏటీసీ ట్రేడ్లు ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, సీఎన్‌సీ మెషీనింగ్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మాన్యుఫాక్చరింగ్ టెక్నీషియన్, మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ,ఆటోమేషన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, వర్చువల్ అనాలిసిస్. కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు, ఐటీఐలను ఆప్షన్లుగా ఎంపిక చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కార్యాలయ పనివేళల్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు నేరుగా రామగుండం ప్రభుత్వ ఐటీఐ/ ఏటీసీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని, రామగుండం ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మండెపల్లి మోడల్ స్కూల్‌లో గణిత ఉపాధ్యాయ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని మండెపల్లి టీజీ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజీలో తాత్కాలిక ప్రాతిపదికన PGT (Mathematics) పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మామిల్ల విఠల్ తెలిపారు.ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు M.Sc (Mathematics), దీ.జుఃు విద్యార్హతలు కలిగి ఉండాలి. అలాగే 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు గణితాన్ని సమర్థవంతంగా బోధించే సామర్థ్యం ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ లిబయోడేటా (రిజ్యూమ్)లితో పాటు విద్యార్హతల జిరాక్స్ ప్రతులను సమర్పించాలి. ఎంపిక ప్రక్రియలో భాగంగా అభ్యర్థులు డెమో క్లాస్ (Demonstration Class) కూడా నిర్వహించాల్సి ఉంటుంది.దరఖాస్తుల స్వీకరణకు 2026 జూలై 4 చివరి తేదీగా నిర్ణయించగా, డెమో క్లాస్ 2026 జూలై 6న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు.మరిన్ని వివరాలకు: మామిల్ల విఠల్, ప్రిన్సిపాల్ టీజీ మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజ్, మండెపల్లి, తంగళ్లపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9985920001.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో బోయినపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక**

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో బోయినపల్లి మండల రెవెన్యూ అధికారికి (తహసీల్దార్) గురువారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం నాయకులు మాట్లాడుతూ, తెలంగాణలో గతంలో లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు ప్రభుత్వ ఆధీనంలో సమర్థవంతంగా పనిచేసి భవన నిర్మాణ కార్మికులకు పెళ్లి, ప్రసూతి, సహజ మరణం, ప్రమాద మరణం తదితర సంక్షేమ పథకాల కింద క్లెయిమ్‌లను సకాలంలో అందించేదని పేర్కొన్నారు.ప్రస్తుతం లేబర్ వెల్ఫేర్ సేవలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడంతో, కార్మికులు దాఖలు చేసిన క్లెయిమ్‌లు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డును తిరిగి ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించడంతో పాటు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల వ్యవస్థను రద్దు చేసి, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే చెల్లించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల సీపీఎం కన్వీనర్ గురిజల శ్రీధర్, మండల నాయకుడు కుడుకల గిరిబాబు, భవన నిర్మాణ కార్మికులు ఎడపల్లి బాబు, బొజ్జ శీను, పొత్తూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

**-జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు**

**పెద్దపల్లి,ప్రతినిధి జూలై 02 ( తెలంగాణ పత్రిక )**

నిరుద్యోగ మైనారిటీ యువతీ, యువకులకు అగ్రశ్రేణి కంపెనీలలో శిక్షణతో కూడిన ఇంటర్న్‌షిప్ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ‘ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్’ పథకాన్ని అమలు చేస్తోందని, అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు 6 లేదా 9 నెలల పాటు ఇంటర్న్‌షిప్ ఉంటుందని, ఇందులో భాగంగా ఒకేసారి ఇచ్చే గ్రాంట్, నెలకు రూ. 9,000చొప్పున ఆర్థిక సహాయం,అందజేయబడుతుందని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలి, విద్యార్హతలు 10వ తరగతి, 12వ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లొమా, అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 2.00 లక్షల లోపు ఉండాలని, ఆసక్తిగల అభ్యర్థులు తమ వివరాలను ్ట్రజూం://జూఎఱఅ్‌వతీఅంష్ట్రఱజూ.ఎఝ.్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

**-నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 2



భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య పిలుపునిచ్చారు మండల కేంద్రంలో నిర్వహించిన బిఎల్ఎ అవగాహన సదస్సుకు నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు సందర్భంగా తోట ఆగయ్య మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి బిఎల్ఎ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, అనర్హుల పేర్లు చేరకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన అభ్యంతరాలు, దరఖాస్తులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు సమర్పించాలని కోరారు. నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే బాధ్యత అందరిదని అన్నారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని బిఎల్ఎ లకు సూచించారు ఈసమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-ఆత్మకూరు మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ**

ఆత్మకూరు జూలై 2: (తెలంగాణ పత్రిక):



ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని, అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదిగల హక్కుల సాధన కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎన్నో సంవత్సరాలుగా నిరంతర ఉద్యమం చేశారని, ఆయన నాయకత్వంలో సాగిన పోరాటాల వల్లే రిజర్వేషన్ల వర్గీకరణ అంశం జాతీయ స్థాయిలో చర్చకు వచ్చిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ స్థాపించి 32 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ ప్రతి కార్యకర్త ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు పూజలు



ముధోల్:02జూలై(తెలంగాణ పత్రిక)

వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని గ్రామ దేవతలకు మండలంలోని ఆష్ట గ్రామస్తులు గురువారం ప్రత్యేక పూజలను చేసి మొక్కలను తీర్చుకున్నారు. గ్రామంలో మహిళలు మంగళ హారతులతో మహాలక్ష్మి అమ్మవారు,ముత్యాలమ్మ , ఊరడవ్వ ఆలయాలకు భజభజంత్రీలతో గోదావరి జలాలను తీసుకువచ్చి గ్రామ దేవతలకు అభిషేకం చేశారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని మొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, వీడీసీ సభ్యులు రాజారెడ్డి, అజయ్ రెడ్డి, భూమేష్, కనకాపురం ముత్యం, గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర శాలివాహన కుల సంఘము ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు

రాయికల్ మండల జులై 2(తెలంగాణ పత్రిక):



ఆషాడ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణకేంద్రంలో గురువారం శ్రీ పెద్దపోచమ్మ తల్లి బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ దేవత అయిన పెద్దపోచమ్మ తల్లి ఆలయానికి సంఘం సభ్యులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ముక్కోటి దేవతలకు ముందుగా పోచమ్మ అనే స్థానిక ఆచారాన్ని అనుసరిస్తూ గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. బెల్లం నైవేద్యం తో కూడిన బోనాలను తలపై మోసుకుంటు ,గొర్రెపోట్లతో, కల్లు,సాకలతో ఆలయానికి చేరుకున్నారు.పసుపు, కుంకుమ,చీరెలు, సారెలు, నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు, పంటలు, పశు సంపదకు ఎలాంటి ఆపదలు రాకుండా పెద్ద పోచమ్మ తల్లి కాపాడాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరినీ సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లి వేడుకున్నారు .ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొత్త పెల్లి గంగారాం, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, కోశాధికారి కొత్త పెల్లి గంగాధర్, సంయుక్త కార్యదర్శి తుంపెట రాజేష్, కార్యవర్గ సభ్యులు గంగాధరి రాజేశం, కొత్త పెల్లి చిన్న గంగారాం,గంగాధరి గంగాధర్, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరు పాటించాలి

**-ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు**

దమ్మపేట, జూలై 02, న్యూస్



దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రతీ నెల ఆరోగ్యం, పారిశుధ్యం, పోషకాహారం పై అవగాహన మరియు స్థానిక సమస్యలను పరిష్కరించే ఉద్దేశ్యంతో నిర్వహించే విలేజ్ హెల్త్ శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ సమావేశంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ తల్లి పాలే బిడ్డకు శ్రేయస్సు అని, పుట్టిన ఆరు నెలల వరకు తల్లి పాలు తప్పని సరిగా బిడ్డకు పట్టాలి అని, ఆరు నెలల తర్వాత పోషక ఆహారంను కొంచెం కొంచెంగా అలవాటు చేస్తూ తినిపించాలన్నారు. బిడ్డకు తల్లి పాల వలన వ్యాధి నిరోధక శక్తితో పాటు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. బిడ్డకు పాలు ఇచ్చే సమయంలో తల్లి పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలి అని, చేతులు శుభ్రంగా కడుక్కొని బిడ్డకు పాలు ఇవ్వాలి అన్నారు. ఉప సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యం అన్నారు. నీరు నిల్వ ఉండకుండా, దోమల నివారణ, పరిసరాలను ఎప్పటికప్పుడు క్రిమిసంహారకాలతో శుభ్రపరచడం ద్వారా సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా మరియు టైఫాయిడ్ వంటి వాటిని సులభంగా అడ్డుకోవచ్చు అన్నారు. వర్షాకాలంలో బ్యాక్టీరియా మరియు వైరస్‌లు త్వరగా వ్యాపిస్తాయి కావున జాగ్రత్తలు పాటించాలి అన్నారు. భోజనానికి ముందు, బయటి నుండి రాగానే చేతులు, కాళ్ళను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అని, ఆహారం, ఎప్పుడూ వేడిగా, తాజాగా వండిన ఆహారాన్ని తినాలి అన్నారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించడానికి కాచి, వడపోసిన నీటిని మాత్రమే త్రాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పగడాల రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, రూపా రాంబాబు, పసుమర్తి కుసుమాంబ, ఏ.ఎన్.ఎం లు, అంగన్వాడీలు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్ నియామకం

**-ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 2





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా బుధవారం రోజున టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షుగా నిమ్మల తిరుపతి గౌడ్ నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు మండల కాంగ్రెస్ నాయకులు గురువారం రోజున అమరవీరుల స్తూపం వద్ద శాలువాలతో సన్మానించి టపాకాయలు పేలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వక్ఫు బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు, కటకం మృత్యుంజయం ,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాంధీబాబు లకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు రానున్న రోజులలో మండల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న అందరిని కలుపుకొని నడుస్తానని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మండలంలో అందరికీ అందేలా కృషి చేస్తానని దానికి మండలం లోని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో యేల్ల బాలకృష్ణ అక్బరుద్దీన్ గోపయ్య గారి లక్ష్మీనారాయణ దమ్మ శ్రీనివాస్ రెడ్డి శివంది దేవయ్య బంగ్లా రాజు గౌడ్ పెద్దవేని మల్లయ్య అక్క పెల్లి బాలయ్య యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ ఎగదండి మహేష్ శనిగారపు నరేష్ వర్మ టేకుమల్ల ప్రవీణ్ లక్కం బాబు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి జిల్లా ఎండోమెంట్ సెల్ కమిటీ నియామకం







**-జిల్లా కన్వీనర్ గా చేపూరి సత్యనారాయణ ఎన్నిక**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 2

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు ఆదేశాల మేరకు బీజేపీ రాష్ట్ర ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కన్వీనర్ వజ్జుల సూర్యప్రకాష జిల్లా ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కమిటీని నియమించారు ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్‌గా చేపూరి సత్యనారాయణ కో-కన్వీనర్‌గా బొమ్మిడి స్వామి జాయింట్ కన్వీనర్లుగా చింతపల్లి వెంకటేశ్వర్ రావు గొట్టె రామచంద్రం లను నియమించారు ఈనియామకాలను రాష్ట్ర ఎండోమెంట్ (ధార్మిక) సెల్ జాయింట్ కన్వీనర్ భోగ రవి కుమార్ బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి లను మర్యాదపూర్వకంగా కలిసి అధికారికంగా ప్రకటించారు ఈసందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులకు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి, ధార్మిక కార్యక్రమాల సమన్వయానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు నూతనంగా నియామకమైన డాక్టర్ చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని తనపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఉంటానని తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు

# హైస్కూల్ గోడను ఆక్రమించి షాపుల నిర్మాణం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు

చందూరు తెలంగాణ పత్రిక జులై 2





స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) ప్రహరీ గోడను ఆక్రమించి అక్రమంగా మడిగెలు (షాపులు) నిర్మిస్తున్నారంటూ పట్టణ యువకులు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన గండూరి జనార్దన్, దోటి వెంకటేశం అనే వ్యక్తులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా మున్సిపల్ షాపులను కేటాయించింది. వారు ఆ షాపులను 7,500లకు అద్దెకు తీసుకుని, ఇతరులకు 14,000లకు సబ్-లీజుకు ఇస్తూ లాభపడుతున్నారు. అయినప్పటికీ, ఎలాంటి పట్టా పత్రాలు లేకుండా దౌర్జన్యంగా 'గ్రామ కంఠం' భూమిలో ఉన్న హైస్కూల్ ప్రహరీ గోడను తొలగించి, పాఠశాల స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని యువకులు ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తి అయిన పాఠశాల స్థలాన్ని కాపాడాలని, ఈ అక్రమ నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని కన్నబోయిన నాగరాజు, ఏకాలపు ఆంజనేయులు, గురిజ రమేష్, బెల్లంకొండ వినయ్ తదితర యువకులు వినతిపత్రంలో అధికారులను కోరారు.

# ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి

-ప్రభుత్వ నిబంధనల మేరకు సేవలు అందించాలి
-రిజిస్ట్రేషన్లు, లైసెన్సుల జారీలో జాప్యానికి తావు ఉండకూడదు
-ఆర్టీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-2 ( తెలంగాణ పత్రిక )

ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలనుజిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,ఆర్టీవో కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా బుక్ అవుతున్న స్లాట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు, ఇతర సేవల జారీ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అన్ని సేవలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని, సేవల అందింపులో



ఎలాంటి జాప్యం, అక్రమాలకు తావు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ప్రతిరోజు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల వివరాలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు అధిక సమయం వేచి ఉండకుండా వారి పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం తాజాగా సవరించిన మార్కెట్ విలువల ప్రకారం, ప్రతి రిజిస్ట్రేషన్‌ను



నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సేవలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలని, కార్యాలయాల్లో ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యార్థుల ప్రాణ రక్షణ భద్రతే ప్రతి డ్రైవర్ తోలి బాధ్యత సీఐ కరుణాకర్

జగిత్యాల, జూలై 2 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో పాఠశాల విద్యార్థులను రక్షణకై రవాణ చేసే ఆటో రిక్షా టాటా మ్యాజిక్ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ అంశాలపై సుమారు 100 మంది ఆటో మరియు టాటా మ్యాజిక్ డ్రైవర్లు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల టౌన్ సీఐ పి. కరుణాకర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు రోడ్డు భద్రత నిబంధనాలు మరియు పాఠశాల విద్యార్థుల సురక్షిత రవాణపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. వాహనాల్లో అనుమతించిన సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించరాదని పిల్లలను ఫుట్‌బోర్డు వాహనం తలుపు వద్ద లేదా వాహనం వెలుపల కూర్చోనివ్వరాదని



పిల్లలు సురక్షితంగా కూర్చున్న తర్వాతే వాహనాన్ని నడపాలని సూచించారు. నిర్ణీత వేగ పరిమితులను పాటించడం డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ మాట్లాడవద్దని మద్యం సేవించి వాహనం నడపవద్దని విద్యార్థులను సురక్షితమైన ప్రదేశాల్లో మాత్రమే ఎక్కించడం దించడం మరియు వాహనాల బ్రేకులు టైర్లు లైట్లు ఇండికేటర్లు హారన్ అన్ని సక్రమంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ఇన్సూరెన్స్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పర్మిట్ వంటి అన్ని చెల్లుబాటు అయ్యే పత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని ట్రాఫిక్ సంకేతాలు మరియు ట్రాఫిక్ పోలీసుల సూచనాలను పాటించాలని తెలిపారు. వర్షాకాలంలో పాఠశాలల పరిసరాల్లో రద్దీ ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచిస్తూ పాఠశాల విద్యార్థుల ప్రాణ రక్షణ భద్రతే ప్రతి డ్రైవర్ యొక్క తొలి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై బోదాసు మల్లేష్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఆటో రిక్షా టాటా మ్యాజిక్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



-జీజీహెచ్ లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి
-ప్రతిరోజు ఎక్స్‌రే నివేదికను కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలి
-ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలి
-ఫ్లులు, ఫ్యూమిగేటర్లు, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు, ల్యాబ్ పరికరాల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-2 ( తెలంగాణ పత్రిక )

గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం (రామగుండం) గోదావరి ఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ సెంటర్, అన్ని వార్డులు, ఇన్‌పేషెంట్ (ఐపీ) విభాగం, ప్రయోగశాలలు, ఎక్స్‌రే విభాగం, ఆసుపత్రి ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ఆసుపత్రిలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ఎక్స్‌రే పరీక్షల నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న లిఫ్ట్‌ను మాన్యువల్ ఆపరేషన్ విధానంలోకి మార్చేందుకు తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎంఎస్ఐడీసీ) ద్వారా చర్యలు



చేపట్టాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో కొత్త లిఫ్ట్ ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా ఆరు గ్రిల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆసుపత్రికి అవసరమైన రెండు ఫ్యూమిగేటర్లు, రెండు కంప్యూటర్లు, రెండు రిఫ్రిజిరేటర్లు, ప్రయోగశాలకు ఐదు యూపీఎస్‌లు, ఒక ప్రింటర్ కొనుగోలు చేసేలా టీఎస్ఎంఎస్ఐడీసీ ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆసుపత్రిలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు, ఆర్ఎంఓ కృపా బాయి, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలి

-ఆన్‌లైన్ టీసీ దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే క్లియర్ చేయాలి
-నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
-ఎఫ్ఆర్ఎస్ ద్వారా ఉపాధ్యాయుల హాజరు నమోదును తప్పనిసరిగా అమలు చేయాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై 2 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచి, 34 వేల మంది విద్యార్థుల నమోదు లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో జీరో నమోదు, 15 లేదా అంతకంటే తక్కువ విద్యార్థుల నమోదు ఉన్న ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ప్రభుత్వ,



ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చే ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ) దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత పాఠశాలలు వెంటనే డ్రాప్‌బాక్స్‌లో స్వీకరించి సకాలంలో క్లియర్ చేయాలని ఆదేశించారు. డ్రాప్‌బాక్స్‌లో ఎలాంటి పెండింగ్‌లు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిబంధనలు పాటించని, సహకరించని ప్రైవేట్ పాఠశాలలకు వివరణ కోరుతూ చర్యలు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉపాధ్యాయులందరూ ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు లేదా “ఆన్ డ్యూటీ”



నమోదును తప్పనిసరిగా చేయాలని, సెలవులో ఉన్న ఉపాధ్యాయుల దరఖాస్తులను సంబంధిత అధికారులు తక్షణమే ఆమోదించడం లేదా తిరస్కరించడం చేయాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి, హాజరు నమోదులో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సెక్టోరియల్ అధికారి మల్లేష్ గౌడ్ ,మండల విద్యాధికారులు, సంబంధిత ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు పై కళా ప్రదర్శనలు



మాడుగులపల్లి//నల్గొండ//జూలై 2:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ ప్రభుత్వం ఎంతో పటిష్టంగా చేపట్టిన ఓటర్ నమోదు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన కళా ప్రదర్శనలు నిర్వహిస్తూ చైతన్య పరుస్తున్నారు. 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు పొందుటకు అర్హత ఉన్నవారు ఓటును నమోదు చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి నల్లగొండ బృంద నాయకులు ఇరిగి శ్రీనివాస్ అన్నారు. మాడ్గులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామంలో ఓటు విలువను, ఓటు హక్కును వినియోగించుకోవలసిన భాద్యతను ఆటా పాట మాటల ద్వారా తమ బృందంతో కలసి కళా ప్రదర్శనలతో ప్రజలను ఆలోచింపజేసి చైతన్య పరిచారు. ఇటీవల తెలంగాణలోకి వచ్చిన సర్ గురించి తెలుపుతూ ఇది బోగస్ ఓట్ల తొలగింపు కోసం వచ్చిందని అర్హత కలిగిన వారి ఓటుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని బిఎల్ఓ ల సహకారంతో సరైన సమాచారన్ని ఫారంలో పొందుపరిస్తే చాలని అన్నారు. కారక్రమంలో సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటాచారి, బిఎల్ఓ లు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులకు రాఘవేందర్ గౌడ్ శుభాకాంక్షలు

-పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
-ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు

మేడ్చల్, జూలై 2 తెలంగాణ పత్రిక (



టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ (జంగయ్య) యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గంలోని 16 డివిజన్లకు నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డివిజన్ అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరవేసేలా కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి డివిజన్ అధ్యక్షుడు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని బూత్‌లలో ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదులో పాల్గొనేలా చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. నూతన నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని రాఘవేందర్ గౌడ్ వ్యక్తం చేశారు.


## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ యువ నాయకుడు బండ విష్ణు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 2

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు బండ విష్ణు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ విష్ణుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న విష్ణు మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావడం కోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు తిరుపతి గౌడ్ మాట్లాడుతూ మండల అధ్యక్షులు పగ్గాలు చేపట్టిన రోజుననే బిఆర్ఎస్ యువ నాయకుడు చేరడం శుభ సూచకమని రానున్న రోజులలో మండలంలోనీ మరి కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు రాష్ట్రంలో రేవంత్ సర్కార్ చేస్తున్న అభివృద్ధియే పార్టీలో చేయడానికి ముందుకు వస్తున్నారని తిరుపతి గౌడ్ తెలిపారు

# కామారెడ్డి బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా మోటూరి శ్రీకాంత్ ఎన్నిక



కామారెడ్డి ,జూలై 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణానికి చెందిన 16 మంది బీజేపీ కౌన్సిలర్ లు బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అద్యక్షతన నిర్వహించిన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా 39 వ వార్డు కౌన్సిలర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మోటురీ శ్రీకాంత్ మాట్లాడుతూ తనకు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా రెండవ సారి అవకాశం ఇచ్చిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కి, తోటి కౌన్సిలర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందుకు మున్సిపల్ లో ప్రజల పక్షాన , కామారెడ్డి పట్టణ అబివృద్ధి కి , సమస్యల పరిష్కారం కోసం గళం విప్పుతానని అన్నారు. అంతే కాకుండా భారతీయ జనతా పార్టీ పటిష్టతకు తోటి కౌన్సిలర్ లతో కలిసి బూత్ స్థాయిలో పని చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తానని అన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులను ఘనంగా సత్కరించిన వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్‌లో భాగంగా వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ వైద్యులను ఘనంగా సన్మానించారు. సమాజానికి విశిష్ట వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా గౌరవించారు.ఈ సందర్భంగా ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సుమన్, ఈఎన్‌టీ స్పెషలిస్ట్ డాక్టర్ దారం విజయకుమార్, అలాగే డాక్టర్ చిట్టిమల్ల ప్రదీప్, డాక్టర్ బచ్చు అనుదీప్, డాక్టర్ దిలీప్, డాక్టర్ సూర శ్రీకర్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రమ్యతో పాటు పలువురు ప్రముఖ వైద్యులను వారి సేవలకు గుర్తింపుగా సత్కరించారు.వక్తలు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్యులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, వారి అంకితభావాన్ని సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజినల్ చైర్‌పర్సన్ రాచమల్ల గాయత్రి, జోనల్ చైర్‌పర్సన్ కాసనగట్టు వజ్రలక్ష్మి, జిల్లా అడిషనల్ క్యాబినెట్ ట్రెజరర్ వేణుగోపాల్, క్లబ్ అధ్యక్షుడు చిట్టిమల్ల సత్యనారాయణ, కోశాధికారి పైడ రవి, కొంజెర్ల నవీన్, పెద్ది రఘునాథ్తో పాటు వాసవి క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. "సదా వాసవి మాత సేవలో" అంటూ కార్యక్రమాన్ని ముగించారు.

# హైదరాబాద్ లో జోగాపూర్ వాసి మృతి

చందుర్తి, జులై 02,తెలంగాణ పత్రిక.



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన గాజుల మల్లేశం కుమారుడు, గాజుల సంతోష్,హైదరాబాద్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగళవారం మృతి చెందాడు. జిహెచ్ఎంసి లారీ ( ఏపీ 20 టి బి 6678 ) వెనుక నుండి డీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు హైదరాబాదులో గత 4 సంవత్సరాలనుండి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తూన్నాడు. కాగా మృతుడి తండ్రి మల్లేశం టైలరింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి వారిది తన ఇద్దరు కుమారులలో పెద్ద కుమారుడు సంతోష్ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండేవాడు. చిన్న కుమారుడు విద్యాభ్యాసం చేస్తున్నాడు సంతోష్ మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. సంతోష్ మృతితో జోగాపూర్ లో విషాదఛాయలు అలుముకున్నాయి.

# మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా చెట్టుపల్లి నియామకంలి

-ప్రజా సమస్యల పరిష్కారమే నా మొదటి ప్రాధాన్యత చెట్టుపల్లి:

మంగపేట, జూలై 2:(తెలంగాణ పత్రిక)



మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చెట్టుపల్లి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మరియు జిల్లా కాంగ్రెస్ నాయకత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. వెంకటేశ్వర్లు నియామకం పట్ల మండలవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పార్టీలో నూతన ఉత్తేజం:**

వెంకటేశ్వర్లు నియామకం మండల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో వెంకటేశ్వర్లుకు ఉన్న పట్టు, కార్యకర్తలను కలుపుకునిపోయే గుణం పార్టీకి ఎంతో కలిసివస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు.

**ప్రజల గొంతుకగా ఉంటా చెట్టుపల్లి:**

ఈ సందర్భంగా చెట్టుపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా మరియు రాష్ట్ర అగ్రనేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "మండలంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి గడపకు తీసుకెళ్తాను. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క అర్హుడైన పేదవాడికి చేరేలా చూడటమే నా బాధ్యత. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతాను. మండల సర్వతోముఖాభివృద్ధికి, నిరుద్యోగ యువత మరియు రైతులకు అండగా ఉండటమే లక్ష్యంగా పనిచేస్తాను," అని స్పష్టం చేశారు.

**కార్యకర్తలే పార్టీకి ప్రాణం**

పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మండలంలో జరగబోయే అన్ని రాజకీయ కార్యక్రమాలను దిగ్విజయం చేస్తామని, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాసర ఆలయ చోరీ కేసు ఛేదన పోలీసులు ముగ్గురు నిందితుల అరెస్టు

నిర్మల్ జిల్లా ప్రతినిధి 02 (తెలంగాణ పత్రిక)






నిర్మల్ జిల్లా బాసర మహాకాళి అమ్మవారి ఆలయంలో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నూతన సాంకేతికతతో పది రోజుల్లోనే నిందితులను గుర్తించారు. డాగ్ స్క్వాడ్, ఫోరెన్సిక్ నిపుణుల సహాయంతో 6 ప్రత్యేక బృందాలతో గాలించారు. ఇద్దరు అంతర్ జిల్లా దొంగలతో పాటు మరొక వ్యక్తిని అరెస్టు చేశారు. వారి నుంచి 1 కిలో 220 గ్రాముల వెండి కిరీటం, 260 గ్రాముల వెండి వస్తువులు, 1 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన పల్లపు ఏడుకొండలు & నిజామాబాద్ జిల్లా కు చెందిన గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ పట్టుబడ్డారు. దొంగిలించిన సొత్తును స్వీకరించి దాచిపెట్టినందుకు సోలాపూర్, మహారాష్ట్ర కు చెందిన కోడామ ఆనంద్ నువ్వు కూడా అరెస్టు చేశారు. వీరు పాత నేరస్తులని, రైల్వే సౌకర్యం గల ఆలయాల్లో చోరీలు చేయడం వీరి ప్రత్యేకతగా గుర్తించారు. కిరీటం విక్రయించేందుకు రైలులో నాందేడ్‌కు వెళు ండగా బాసర రైల్వే స్టేషన్ వద్ద ముగ్గురినీ అదుపులోకి తీసుకున్నారు. కేసు ఛేదించిన ముధోల్ సీఐ, బాసర ఎస్ఐ, కానిస్టేబుళ్లు భీమేష్, రపతోళ్ల మోహన్‌తో పాటు సిబ్బందిని జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల అభినందించారు.

# పుస్తక జ్ఞానానికి సామాజిక కోణాన్ని జోడించాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

-సోన్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

-విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 02 (తెలంగాణ పత్రిక)



కేవలం పుస్తకాల్లోని పాఠాలను నేర్చుకోవడం మాత్రమే కాకుండా, వాటిని సమాజంలో జరుగుతున్న పరిణామాలతో అనుసంధానం చేసుకుంటూ విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా విద్యార్థులకు సూచించారు. గురువారం సోన్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యా బోధన, వసతి, ఆహారం, పరిశుభ్రత వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా పాఠశాలలోని తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించారు. అనంతరం వంటశాల, సరుకుల నిల్వ గది, భోజనశాలను తనిఖీ చేసి అక్కడి పరిశుభ్రత, ఆహార నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. మెస్ కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ నాణ్యమైన కూరగా యలు, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగి ంచాలని, వంటశాలలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు, స్టాక్ రిజిస్టర్‌ను క్రమం తప్పకుండా నవీకరించాలని సూచించారు. అనంతరం పదో తరగతి గదికి వెళ్లిన కలెక్టర్ విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి జవాబు పత్రాలను పరిశీలించి, గణితం, భౌతిక శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరీక్షించారు. కొంతమంది విద్యార్థులను బోర్డుపై లెక్కలు చేయించి, సమస్యల పరిష్కార విధానాన్ని వివరింపజేశారు. శాస్త్రవేత్తల కృషి, విజ్ఞాన శాస్త్రం సమాజ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్ర గురించి వివరించి, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమకాలీన సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక అంశాలపై కూడా అవగాహన పెంపొందించ ుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రశ్నలు అడిగే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవడం, పుస్తక పఠనం చేయడం ద్వారా విజ్ఞానాన్ని విస్తరించుకోవాలని కలెక్టర్ సూచించారు. సృజనాత్మకత, ఆలోచన, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకుంటే ఉన్నత లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, వసతి, భోజన సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ప్రత్యేక అధికారి సుధాకర్, తహసీల్దార్ సంతోష్, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# హరీష్ రావు అక్రమ అరెస్ట్ నీ తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 2



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గురుకుల పాఠశాలల టెండర్లలో అవినీతిని ఎండగట్టేందుకు సిద్ధమైన మాజీ మంత్రి లిహరీశ్‌రావు మరియు ఇతర బీఆర్ఎస్ ముఖ్యనేతలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. మంత్రులు విసిరిన బహిరంగ చర్చ సవాలును స్వీకరించి, ఆధారాలతో సహా గన్‌పార్క్‌కు బయలుదేరిన నేతలను మార్గమధ్యలోనే అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వం యొక్క పిరికితనానికి, అప్రజాస్వామిక ధోరణికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న విమర్శలకు సమాధానం చెప్పలేక, పోలీసు బలగాలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రయత్నించడం దుర్మార్గమని మెచ్చా నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ముందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా ప్రభుత్వం తన అసమర్థతను చాటుకుంటోందని ఆయన పేర్కొన్నారు. కేవలం పోలీసుల అండతో ప్రతిపక్షాలను భయపెట్టి, ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు ఫలించవని ఆయన హెచ్చరించారు. అక్రమంగా అరెస్టు చేసిన హరీశ్‌రావుతో పాటు పార్టీ నేతలను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, ఇలాంటి అణచివేత చర్యలు మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మెచ్చా నాగేశ్వరరావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలి

ముధోల్: 02జూలై(తెలంగాణ పత్రిక)



విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఉదయం అందజేస్తున్న అల్పాహారాన్ని పరిశీలించి విద్యార్థులకు అందజేస్తున్న భోజన గురించి అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో మరుగుదొడ్లు పరిశీలించి, శానిటేషన్ ఎప్పటికప్పుడు చేసుకోవాలన్నారు. వంటగదిని పరిశీలించి శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని అన్నారు. బాలికల వసతి గృహానికి సొంత భవనం మంజూరైనట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న డాక్టర్ వంశీకృష్ణ

తెలంగాణ పత్రిక చారకొండ జులై 2

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలం కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ . నూతనగా మండల కేంద్రంలో మహిళా సంఘాల భవనం 30 లక్షలతో శంకుస్థాపన కార్యక్రమం చేశారు. అలాగే అనంతరం కేజీబీవీ గర్ల్స్ హై స్కూల్ లో అదరపు గదులు పూర్తయిన సందర్భంగా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధికారులతో కలిసి ప్రారంభించారు . అలాగే విద్యార్థులతో కాసేపు ముచ్చటిస్తూ హాస్టల్లో సరైన సదుపాయాలు ఉన్నాయో లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యకు మొదటి ప్రాధాన్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వడం జరుగుతుంది. విద్యార్థులకు అవసరమయ్యే అన్ని



వస్తువులు ఒక కిట్టు రూపంలో విద్యార్థులకు రేవంత్ సర్కార్ కాంగ్రెస్ ప్రభుత్వం అందించనుంది. విద్యార్థులందరూ బాగా చదివి తల్లిదండ్రులకు చదువు చెప్పిన టీచర్లకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఎలాంటి చెడు అలవాట్లకు పోకుండా చదువు పైన దృష్టి సాధించాలని, చదువుతూనే జీవితాలు మారుతాయి, మీరు ఉన్నత స్థాయి ఎదుగుతారని ఆయన అన్నారు. అలాగే రైతులకు పత్తి విత్తనాలను కాంగ్రెస్ ప్రభుత్వం



ఉచితంగా పత్తి విత్తనాల ప్యాకెట్లు రైతులకు వ్యవసాయ అధికారులతో కలిసి అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా వ్యవసాయానికి, విద్యకు,మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు . మన రాష్ట్రంలో అభివృద్ధి, విద్య సంక్షేమాలు కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే ప్రజలకు మేలు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో రాజన్న సిరిసిల్ల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి: డీఎంహెచ్‌వో డాక్టర్ జి. ఏంజెలా ఆల్ఫ్రెడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలో అగ్రభాగాన నిలిపేందుకు ప్రతి వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. ఏంజెలా ఆల్ఫ్రెడ్ సూచించారు.గురువారం ఆమె వేములవాడలోని బస్తీ దవాఖాన, పాలియేటివ్ కేర్ కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుపై దిశానిర్దేశం చేశారు.గర్భిణుల నమోదు తొలి త్రైమాసికంలోనే పూర్తి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసూతి సేవలు పొందేలా ప్రోత్సహించాలని సూచించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులను గుర్తించి ఐరన్ మాత్రలు అందించడంతో పాటు వాటిని క్రమం తప్పకుండా వినియోగించేలా చూడాలని తెలిపారు. జిల్లాలో సిజేరియన్ ప్రసవాల శాతం అధికంగా ఉండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొంటూ, సాధారణ ప్రసవాలపై గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా



తొలి గర్భధారణలో ఉన్న మహిళలకు యోగా శిక్షణ అందించడంతో పాటు, సాధారణ ప్రసవం వల్ల కలిగే ప్రయోజనాలను కుటుంబ సభ్యులకు వివరించాలని చెప్పారు.అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే చికిత్స అందించాలని ఆదేశించారు. మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయిలో మానసిక సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని సైకియాట్రిస్ట్‌కు రిఫర్ చేయాలని సూచించారు. సార్వత్రిక టీకా కార్యక్రమంలో ప్రతి శిశువుకు పూర్తి స్థాయిలో టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలని, క్షయవ్యాధి అనుమానితులకు



తప్పనిసరిగా కఫ పరీక్షలు నిర్వహించి, పాజిటివ్‌గా నిర్ధారణ అయితే పూర్తి చికిత్స అందించాలని తెలిపారు.కాలానుగుణ వ్యాధులు, ముఖ్యంగా డెంగ్యూ వంటి కీటక జనిత వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పాజిటివ్ కేసులు నమోదైన ప్రాంతాల్లో వెంటనే క్రిమిసంహారక మందులు పిచికారీ చేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని ల్యాబ్ టెక్నీషియన్లు, సబ్ యూనిట్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ అనిత, డాక్టర్ వేణుగోపాల్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, డీపీవో రాజేందర్, కార్తీక్, మహేష్, రామనాథన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం.. లబ్ధిదారుల్లో హర్షాతిరేకం



-దామరంచ, నెల్లూరు గ్రామాల్లో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు
-కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 02 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల పరిధిలోని దామరంచ,నెల్లూరు గ్రామాల్లో నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు గృహప్రవేశం చేసి తమ కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబానికి హక్కు అని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా శాశ్వత నివాస సౌకర్యం కల్పిస్తూ వారి జీవితాల్లో భరోసా



నింపుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయడం తమ బాధ్యత అని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా నిరంతరం పర్యవేక్షిస్తానని చెప్పారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గృహ వసతి కల్పించడం ద్వారా కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవం పెరుగుతాయని తెలిపారు. కొత్త ఇంట్లో అడుగుపెట్టిన లబ్ధిదారులు



తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కోసం ఎదురుచూసిన తమ కల ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నెరవేరిందని చెప్పారు. వర్షాలు, ఎండలు, అద్దె ఇళ్ల కష్టాల నుంచి విముక్తి లభించిందని, ఇప్పుడు తమ పిల్లలకు సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణంలో జీవించే అవకాశం దక్కిందని పేర్కొన్నారు. పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని సొంతింటి కలను నిజం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెంట్ కార్యదర్శి తలారి మల్లేశం, జిల్లా కార్యదర్శి నంబూద్రి గుప్తా, సొసైటీ డైరెక్టర్ కృష్ణ గౌడ్, దామరంచ సర్పంచ్ నాగమణి విట్టల్ గౌడ్, కొత్త ముత్తబాయ్, వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎస్సైను సన్మానించిన సర్పంచులు

కోటగిరి తెలంగాణ పత్రిక జులై 2.

కోటగిరి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కార్యాలయంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ శ్రీనివాస్ ను సర్పంచ్లందరూ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బర్ల మధుకర్ మాట్లాడుతూ.... గ్రామాలలో ఆవంచనియ సంఘటన జరగకుండా శాంతి భద్రతలను కాపాడుతూ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లకు మద్దతుగా ఉండాలన్నారు. సర్పంచులు ఎల్లవేళలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు పోలీస్ సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం




ఉపాధ్యక్షులు కోర్ర రవి నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు శ్వేతా సూర్యకాంత్ గైని వీరమని అర్జున్ ఈరవంతరావు పటేల్ పుప్పల గంగారం గౌస్ స్థానిక నాయకులు వెల్లంకి రంగబాబు చౌదరి విట్టల్ పటేల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి గల్ఫ్ గంగపుత్ర నాయకుల ఆర్థిక సాయం



చందుర్తి, జులై 02,తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామానికి చెందిన ఎల్ల శ్రీనివాస్ (42) అనే గల్ఫ్ కార్మికుడు ఇటీవల దుబాయ్ నుండి సెలవుపై స్వదేశానికి వచ్చి ,రుద్రంగి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబానికి గల్ఫ్ గంగపుత్ర ఐక్య సంక్షేమ సంఘం మరియు సహాయనిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మృతుడి కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు తోకల శంకర్, గంగపుత్ర నాయకులు సముద్రాల తిరుపతి ,ఆర్మూల పవన్ తదితరులు మాట్లాడుతూ. శ్రీనివాస్ మృతి బాధాకరమని పేర్కొన్నారు. గల్ఫ్ దేశంలో గంగపుత్రుల ఐక్యత కోసం తమతో పాటు కలిసి పనిచేసిన శ్రీనివాస్ అకాల మరణం తమను కలచివేసిందని పేర్కొన్నారు.గురువారం ఆయన నివాసంలో మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతడం మృతుడి కుటుంబానికి 50 రూపాయల అర్థిక సహాయాన్ని వారు అందజేశారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తమ సంఘం ఎల్లవేళల కృషి చేస్తుందని ఈసందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర నాయకులు గుమ్ముల అంజయ్య, కల్లెడ నరసింహరాజు, దేశవేని మురళీధర్, తోకల పెద్దనర్సయ్య, తోకల లచ్చయ్య, గంగాధర్, చంద్రయ్య, దశరథం,చిన్న నర్సయ్య,రాజు,రాజేశం , నరేష్,ఇందయ్య,పోచయ్య, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుణాల లక్ష్యాలు తప్పనిసరిగా చేరాలి.. ఉపాధి, పరిశ్రమలకు బ్యాంకులు చేయూతనివ్వాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని బ్యాంకులు తమకు కేటాయించిన వార్షిక రుణ లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేసి, వ్యవసాయం, విద్య, స్వయం ఉపాధి, పరిశ్రమలు, గృహ నిర్మాణ రంగాలకు అవసరమైన రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్, డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (డీఎల్‌బీసీ) చైర్‌పర్సన్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్‌ఆర్‌సీ) సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ, గృహ, విద్యా రుణాలు, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాల రుణాలు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఈ, స్వానిధి, శ్రీనిధి తదితర పథకాల అమలు, పురోగతిపై బ్యాంకుల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 2026--27 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు.ఈ ఏడాది వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 3,262 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ. 618 కోట్లు, విద్య, గృహ నిర్మాణం, ఇతర రంగాలకు రూ. 148 కోట్లు కలిపి మొత్తం రూ. 4,029 కోట్ల వార్షిక రుణ లక్ష్యాన్ని నిర్ణయించారు.కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ, విద్య, స్వయం ఉపాధి రుణాలను 100 శాతం లక్ష్యానికి అనుగుణంగా మంజూరు చేయాలని, గృహ నిర్మాణ రుణాల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఆర్‌సెటీ శిక్షణ కేంద్రంలో కుట్టు, డ్రైవింగ్‌తో పాటు మార్కెట్ డిమాండ్ ఉన్న నైపుణ్య కోర్సుల్లో శిక్షణ అందించి, శిక్షణ పొందిన వారు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా బ్యాంకులు సహకరించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలకు బ్యాంకింగ్ సేవలు విస్తరించాలని, బ్యాంకింగ్ కరస్పాండెంట్ల సేవలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, వస్త్ర పరిశ్రమ, మత్స్యశాఖతో పాటు ఇతర అసంఘటిత రంగ కార్మికులను పీఎంఎస్‌బీవై, పీఎంజేజేబీవై వంటి తక్కువ ప్రీమియం గల ప్రభుత్వ బీమా పథకాలలో నమోదు చేయించాలని ఆదేశించారు.ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడంతో పాటు, సైబర్ ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని, అత్యవసరంగా 1930, 1945 హెల్ప్‌లైన్ నంబర్లపై ప్రచారం నిర్వహించాలని సూచించారు.జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్న కలెక్టర్, గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఇప్పటికే ఒక ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పనిచేస్తోందని, మరో రెండు యూనిట్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్న పారిశ్రామికవేత్తలు జిల్లా పరిశ్రమల శాఖను సంప్రదించాలని సూచించారు.గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, మత్స్యశాఖ తదితర శాఖలు నాబార్డ్ ద్వారా అందుబాటులో ఉన్న ఉపాధి, శిక్షణ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని జిల్లా ఆర్థికాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎల్‌డీఎం మల్లికార్జునరావు, ఆర్‌బీఐ ఏజీఎం గోరేఖర్, నాబార్డ్ డీడీఎం దిలీప్, లీడ్ బ్యాంక్ రీజినల్ హెడ్ నటరాజ్, ఎస్‌బీఐ ఆర్‌ఎం పద్మజ, టీజీబీ ఆర్‌ఎం రాజా నరేంద్ర, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా ప్రముఖ సీఏలకు వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ ఘన సన్మానం




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఈవెంట్‌లో భాగంగా వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్లు శ్రీ రామిడి సంతోష్ , కొండ రవి రాజా ఘనంగా సన్మానించారు. వారి సేవలను గుర్తించి గౌరవించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని వాసవి క్లబ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐపీసీ అధికారి శ్రీ పాత రాధాకిషన్, జిల్లా అడిషనల్ క్యాబినెట్ ట్రెజరర్ బొడ్ల సంతోష్ , జిల్లా వేణుగోపాల్ , వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ అధ్యక్షులు చిట్టిమల్ల సత్యనారాయణ, సెక్రటరీ పాత రాహుల్ నారాయణ , కోశాధికారి పైడ రవి , పాత శేఖర్ , నార్ల బాలకిషన్ ,పెద్ది రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వాసవి క్లబ్ ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ను పరిశీలించిన కామారెడ్డి కలెక్టర్



కామారెడ్డి , జులై 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం నిజాంసాగర్, పెద్దకొడప్గల్ మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాలను పరిశీలించారు.దనిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి నిల్వల పరిశీలన -- రైతుల అవసరాలకు అనుగుణంగా నీటి విడుదలకు ఆదేశాలు మధ్యాహ్నం నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన జిల్లా కలెక్టర్ డ్యాంలోని ప్రస్తుత నీటి నిల్వల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను నీటి నిల్వల వివరాలు అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు 6.00 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత వర్షాకాల వ్యవసాయ సీజన్‌లో నారుమడులు, పంటల సాగుకు అవసరమైన మేర నీటిని విడుదల చేసేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ యు జి సి అఫైర్స్ డైరెక్టర్ గా డా.పాత నాగరాజు నియామకశీ




కామారెడ్డి , జులై 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి అర్థశాస్త్ర విభాగానికి చెందిన సహ ఆచార్యులు,మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ నాగరాజు పాతకు యుజిసి అఫైర్స్ డైరెక్టర్ గా ఉత్తర్వులు అందజేసినారు. డాక్టర్ నాగరాజు పాత గతంలో అర్థశాస్త్ర విభాగాధిపతిగా,పాఠ్య ప్రణాళిక సంఘ అధ్యక్షులుగా,ప్రిన్సిపల్ గా, ప్లేస్మెంట్స్ అండ్ ట్రైనింగ్ సెల్ డైరెక్టర్ గా,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ గా సుదీర్ఘకాలం బాధ్యతలు నిర్వహించారు. యుజిసి అఫైర్స్ డైరెక్టర్ గా నియామకమైన డాక్టర్ పాత నాగరాజుకు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్

-వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నార్కోటిక్స్ అధికారుల అవగాహన కార్యక్రమం

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 02 (తెలంగాణ పత్రిక):





వె ల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నార్కోటిక్స్ విభాగం అధికారులు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మాదకద్రవ్యాల వ్యసనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసై విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసు శాఖ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలని కాలేజీల బంద్ విజయవంతం

-రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు ఇవ్వాలి.. బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి//జులై2:(తెలంగాణ పత్రిక):-




పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యా సంస్థల కళాశాలల బంధు విజయవంతమైనట్లు బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానికే కాంగ్రెస్ పార్టీ ఉందని నమ్మించి ఈరోజు అధికారంలోకి వచ్చాక పేద పిల్లలు చదువుకుంటానికి పైసలు ఇస్తానికి ఆయనకు మనసు రావడంలేదని అన్నారు. కాలేజీ యాజమాన్యాలు పూర్తి ఫీజు కడితేనే విద్యార్థులకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇస్తామని చెబుతున్నాయని చేతకాని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని ఆయన డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. పాత పద్ధతిలోనే ఫీజు రియంబర్స్మెంట్ స్కీమును యథావిధిగా అమలు చేయాలని అన్నారు. మరియు పదివేల ర్యాంకు నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక, బీసీ మహిళ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు ఎస్ పి నాయుడు, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజు ముదిరాజ్,యస్సి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు ఉబ్బపల్లి శంకర్, సిరి గణేష్, శాంతికుమార్, శ్రీజ, శ్రీవల్లి, గాయత్రీ, సహస్ర, మానస, శ్రీవాణి, సిరి, సాయికుమార్, గౌతమ్, అశోక్ కుమార్, వెన్నెల, పావని, కరుణాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రికార్డులు అప్పగించక పోవడం, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం

-పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల రికార్డులు అప్పగించడంలో నిర్లక్ష్యం

-పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-02 ( తెలంగాణ పత్రిక )



పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.డి. అమ్జద్ పాషాను సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఉత్తర్వులు జారీ చేశారు. గతంలో శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామపంచాయతీ, పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామపంచాయతీలలో విధులు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామపంచాయతీల రికార్డులను ఇప్పటివరకు అప్పగించకపోవడంతో పాటు విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు మండల పంచాయతీ అధికారులు నివేదించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ విషయమై పలుమార్లు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఫోన్ ద్వారా మూడు రోజుల గడువు ఇచ్చి పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల పూర్తి రికార్డులను అప్పగించాలని ఆదేశించినప్పటికీ, సంబంధిత పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని, ఎలాంటి వివరణ కూడా సమర్పించలేదని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను అప్పగించకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అందుబాటులో ఉన్న నివేదికలు, సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం ఎస్.డి. అమ్జద్ పాషాను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.సస్పెన్షన్ కాలంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి ప్రధాన కార్యాలయంగా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీ నిర్ణయించినట్లు, జిల్లా పంచాయతీ అధికారి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వీడరాదని, నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ (జీవనభృతి) చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి



-ప్రభుత్వ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో భోజన నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలి

-హోటళ్లు, రెస్టారెంట్లు, పర్మిట్ రూమ్‌లలో ఆహార భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పరిశీలించాలి

-నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-2 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు .గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయాలు (కేజీబీవీలు), ఆదర్శ పాఠశాలలు, ఇతర రెసిడెన్షియల్ విద్యాసం స్థలను ఫుడ్ సేఫ్టీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేసి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు.ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పరిశుభ్రత, వడ్డింపు విధానాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందికి ఆహార భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలోని వైన్స్ షాపులకు అనుబం ధంగా ఉన్న పర్మిట్ రూమ్‌లలో విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను కూడా పరిశీ లించాలని తెలిపారు. పెద్ద ,పెద్ద హోటళ్లు, రెస్టారెంట్ల వంటశాల లను తరచూ తనిఖీ చేసి పరిశుభ్రత, ఆహార భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో నిర్ధారించాలని ఆదేశించారు .నిబంధనలు ఉల్లంఘిస్తున్న హోటళ్లు, రెస్టారెం ట్లను తాత్కాలికంగా మూసివేసి, అవసరమైన మార్పులు చేపట్టిన తర్వాత మాత్రమే తిరిగి నిర్వహించేందుకు అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులను ఆదేశించారు.మే 29 తేదీన మంథని మార్కెట్ ప్రాంతంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ మెస్, జూన్ 13వ తేదీన గోదావరిఖనిలోని డిస్టినేషన్ రెస్టారెంట్ లలో తనిఖీలు నిర్వహించి అపరిశుభ్రత లోపాలను గుర్తించి రెస్టారెంట్లను మూసి వేయడం జరిగింది, ఆహార భద్రత అధికారుల తనిఖీ తరువాత రెస్టారెంట్లలో పరిశుభ్రమైన నాణ్యతమైన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు చేపట్టి తిరిగి జూన్ 4వ తేదీన శ్రీ సాయి రెస్టారెంట్, జూన్ 30వ తేదీన డిస్ట్రిబ్యూషన్ రెస్టారెంట్లు తిరిగి ప్రారంభించడానికి అవసరమైన అనుమతులు జారీ చేశామని ఫుడ్ సేఫ్టీ అధికారులు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిఆర్డిఓ కాలిందిని, డిఎంహెచ్వో డాక్టర్ పవిత్ర, ఫుడ్ సేఫ్టీ అధికారి అంకిత్ రెడ్డి, సంబంధిత పాల్గొన్నారు



# మొలకెత్తని.... తేజస్విని సోయా సీడ్స్





**-ఆందోళనలో రైతులు**

**ముధోల్: 02జూలై(తెలంగాణ పత్రిక)**

రైతులు ఎంతో ఆశతో ఖరీఫ్ లో సోయా పంటను సాగు చేసి దిగుబడులు సాధించ వచ్చని సోనం కంపెనీ కి చెందిన తేజస్వి సోయా విత్తనాలు వేయడంతో మొలకెత్తక రైతులను నట్టింట నిలువుగా ముంచేసింది. మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు తేజస్వి సోయా విత్తనాలను మొలకెత్తిక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రానికి చెందిన రమకాంత్ పటేల్ 5 ఎకరాల్లో, దొంతుల్ వార్ సంజు నాలుగు ఎకరాల్లో తేజస్వి సీడ్స్ సోయా విత్తనాలను వేశారు. సోయపంట కు తొలి దశలోనే అనుకున్న స్థాయిలో వర్షాలు పడిన తేజస్వి సోయా విత్తనాలు నాసిరకంగా ఉండడంతో సదురు రైతులు ఆందోళనకు గురయ్యారు. ఖరీఫ్ సాగులో పెట్టిన పెట్టుబడులకు సోయా విత్తనాలు మొలకెత్తక పోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయి పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో తేజస్వి సోయా విత్తనాలను కొనుగోలు చేసిన పలువురు రైతుల పంట పొలాల్లో మొలకెత్తక పోవడంతో తీవ్ర ఆవేదనకు వ్యక్తం చేస్తున్నారు. ఖరీదైన తేజస్వి సోయా విత్తనాలను విత్తిన మొలకెత్తక పోవడంపై సంబంధిత కంపెనీ యజమాన్యం, వ్యవసాయ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

# కాళేశ్వరం వైఫల్యాలపై హరీశ్ రావు సమాధానం చెప్పాలి

**-అబద్ధాలు చెప్తేనే హరీష్ రావు కి నిద్ర పడుతుంది..**
**-ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారు..**
**-రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది..**
**-ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 2 ( తెలంగాణ పత్రిక )**




కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ ఽ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు.కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీలు రెండేళ్లు కూడా గడవక ముందే కుంగి పోవడానికి కారకులెవరో మాజీ మంత్రి హరీశ్ రావు సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో ఆయన ధ్వజమెత్తారు. అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్న హరీశ్ రావుకు, రోజుకో వంద అబద్ధాలు చెబితేనే నిద్ర పడుతుందని ఎద్దేవా చేశారు. ?రెండేళ్లకే కుంగిపోయిన ప్రాజెక్టులు ?ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తామే పెద్ద ఇంజనీర్లలా కేసీఆర్, హరీశ్ రావు కాళేశ్వరం డిజైన్లను మార్చారని విమర్శించారు.నువ్వు, నీ మామ (కేసీఆర్) ఇంజనీర్ల అవతారమెత్తి కట్టిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు రెండేళ్లు తిరక్కుండానే ఎందుకు కుంగిపోయాయి? దీనికి రాష్ట్ర ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?" అని ప్రశ్నించారు. కిందికి పోయే నీళ్లను ఎత్తిపోసే విధానం ప్రపంచంలో ఎవరూ చేయనట్లుగా గతంలో బస్సులు పెట్టి మరీ టూరిస్టు ప్లేస్‌లా చూపించారని, కానీ నేడు ఆ ప్రాజెక్టులు కొట్టుకుపోయిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (చీఱూూ) ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, ఇప్పటికే కొన్ని మరమ్మతు పనులు కూడా ప్రారంభమయ్యాయని తెలిపారు.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చేసిందేమీ లేదు!**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సెంటిమెంట్‌ను వాడుకుని వాళ్ళ పార్టీని బతికించుకుందే తప్ప, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతాంగానికి చేసిందేమీ లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీలు ప్రారంభించిన ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్ట్ ద్వారా ఫస్ట్ ఫేజ్‌లోనే 5,40,000 ఎకరాలకు సాగునీరు అందిందని గుర్తు చేశారు. కానీ, కాళేశ్వరం పేరుతో కట్టిన లిఫ్టుల ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కనీసం 50 వేల ఎకరాలకైనా నీళ్లిచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇక్కడి నీళ్లను మెదక్ జిల్లాలోని కొండపోచమ్మ, మల్లన్న సాగర్ రిజర్వాయర్లకు తరలించుకుపోయి తమ సొంత భూములను తడుపుకున్నారని ఆరోపించారు.?కాంగ్రెస్ ?ప్రభుత్వం ధాన్యమే కొనడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రికార్డు స్థాయిలో 82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని స్పష్టం చేశారు. అలాగే నష్టం వచ్చినా కూడా మార్క్‌ఫెడ్ ద్వారా 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను సేకరించిన ఘనత తమదేనన్నారు. ఏకకాలంలో రూ. 21 వేల కోట్లు కేటాయించి 25 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని, లబ్ధి పొందిన రైతులు మళ్లీ బ్యాంకులకు వెళ్లి కొత్త రుణాలు తెచ్చుకుంటున్నారని వివరించారు. బీఆర్ఎస్ పదేళ్ల హయాంలో ఇలా ఏకకాలంలో రుణమాఫీ జరిగి, మళ్లీ లోన్లు తెచ్చుకున్న ఒక్క రైతునైనా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చూపించగలరా అని సవాల్ విసిరారు.

**త్వరలోనే రూ. 9,000 కోట్ల రైతు భరోసా జమ**

?ఇప్పటికే మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు రూ. 4,000 కోట్లకు పైగా రైతు భరోసా నిధులు విడుదల చేశామని వెల్లడించారు. రాబోయే ఏడు రోజుల్లో మిగతా రైతులందరికీ ఎకరాకు రూ. 6,000 చొప్పున దాదాపు రూ. 9,000 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయబోతున్నట్లు ప్రకటించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న వడ్లకు రూ. 500 బోనస్ (గత రెండు సీజన్లలో రూ. 1050 కోట్లు, రూ. 1800 కోట్లు) వంటి పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుంటే బీఆర్ఎస్ నేతలు అధికారం పోయిన ఫ్రస్టేషన్‌లో పిచ్చి కూతలు కూస్తున్నారని, ఇప్పటికైనా అబద్ధాల ప్రచారం మానుకుని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని హితవు పలికారు.ఈ మీడియా సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆకుల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు, పడాల అజయ్ గౌడ్, మెతుకు కాంతయ్య, చెల్లోజ రాజు, చిలుక సతీష్, అర్నూటీ సంతోష్,బద్దం అజయ్ రెడ్డి,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌పై ప్రతిపక్షాల అనవసర రాద్ధాంతం: నరెడ్ల గౌతమ్ రెడ్డి

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక**

యూరియా అక్రమ వినియోగాన్ని అరికట్టి, దళారుల వ్యవస్థకు చెక్ పెట్టి రైతులకు ఎరువులు పారదర్శకంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా యాప్‌పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని తిప్పాయిపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడు, వార్డు సభ్యుడు, కొడిమ్యాల మండల కాంగ్రెస్ నాయకుడు నరెడ్ల గౌతమ్ రెడ్డి విమర్శించారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీ పారదర్శకంగా జరుగుతోందని, రైతులకు అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో ఉండటంతో పాటు, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహన కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. దీంతో పంటల దిగుబడి పెరగడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైతు సంక్షేమ రాష్ట్రంగా ముందుకు సాగుతోందని, చొప్పదండి నియోజకవర్గంలోని ఏ మండలంలోనూ యూరియా కొరత తలెత్తకుండా ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. రైతులకు పంట పెట్టుబడి కోసం సకాలంలో రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంకు కొడిమ్యాల మండల రైతుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నరెడ్ల గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు.



# డబిల్‌పూర్ మల్కా చెరువు కట్టపై తుమ్మ చెట్లతో ప్రమాదకర పరిస్థితి

**-దారి మొత్తం చెట్లు పేరుకుపోవడంతో వాహనాలు కనపడకపోవడంతో ప్రమాదాలకు జరుగుతున్నాయి**



**మేడ్చల్, జూలై 2): తెలంగాణ పత్రిక**



మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామ మాల్కా చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా విస్తరించిన తుమ్మ చెట్లు వాహన దారులకు తీవ్ర ఇబ్బ ందులు కలిగిస్తున్నాయి. రోడ్డుపైకి వంగి ఉన్న కొమ్మల కారణంగా రాకపోకలు సాఫీగా సాగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల కొమ్మలు దారిని ఆక్రమించడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ఇప్పటికే పలు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, రాత్రివేళ ప్రయాణించే వారు మరింత ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. వర్షాకాలంలో ఈ మార్గం మరింత ప్రమాదకరంగా మారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు. చీకటి, వర్షం, వంగిన కొమ్మల కారణంగా ప్రయాణం కష్టతరమవుతోందని, ప్రాణనష్టం జరిగితే తప్ప అధికారులు స్పందించడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, రోడ్డుపైకి వంగి ఉన్న తుమ్మ చెట్ల కొమ్మలను తొలగించి, చెరువు కట్టపై ప్రయాణించే ప్రజలకు భద్రత కల్పించే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ గృహాల నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ,జులై 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంపెద్దకొడప్గల్ మండలంలోని బుర్గుపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ గృహ లబ్ధిదారుల ఇంటి నిర్మాణ ప్రారంభం (గ్రౌండింగ్) కోసం నిర్వహించిన హౌస్ మార్కింగ్ (మార్క్అవుట్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద పూర్తయిన ఒక గృహాన్ని ప్రారంభించి, గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఎస్ఐఆర్ కార్యక్రమం పరిశీలన బుర్గుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించడంతో పాటు, బీఎల్‌వో యాప్ ద్వారా ఫారమ్‌ల డిజిటలైజేషన్ ప్రక్రియను తనిఖీ చేశారు. కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో బాన్సువాడ ఆర్డీవో, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, పర్యాటక శాఖ డిప్యూటీ ఇంజనీర్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి, మిషన్ భగీరథ డివిజనల్ ఇంజనీర్, సీడీపీఓ, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల విద్యాశాఖ అధికారి, వైద్యాధికారి, పంచాయతీరాజ్, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, పర్యాటక శాఖల అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## ఎకో టూరిజం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్



కామారెడ్డి, జులై 2, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానిజాంసాగర్ సమీపంలో ఎకో టూరిజం ప్రాజెక్టు కింద నిర్మాణంలో ఉన్న కాటేజీలు, లగ్జరీ సూట్లు, డీలక్స్ గదులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సుమారు రూ.9.90 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టులో 7 డీలక్స్ గదులు, 10 సూట్ల నిర్మాణం జరుగుతోందని అధికారులు వివరించారు. పనులను వేగవంతం చేసి ఈ నెలాఖరు నాటికి పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనిపై పర్యాటక శాఖ డిప్యూటీ ఇంజనీర్ స్పందిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

## కాంగ్రెసును ఇంటికి పంపించే సమయం వచ్చింది

-తెలంగాణాలోనూ అధికారంలోకి వస్తాం..
-బొగ్గు కుంభకోణంపై గళమెత్తింది కిషన్ రెడ్డే..
-బిజెపి ఎస్టి మోర్చా జిల్లాధ్యక్షుడు అరుణ్ రంజా..



పెద్దపల్లి,ప్రతినిధి జూలై02 ( తెలంగాణ పత్రిక )

అతితక్కువకాలంలో ప్రజావ్యతిరేకతను మూటగట్టుకొని తెలాంగాణా రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపే సమయం ఆసన్నమైందని బిజెపి ఎస్టీమోర్చా జిల్లాధ్యక్షుడు అరుణ్ రంజా స్పష్టం చేశారు. నూతనంగా బాద్యతలు చేపట్టిన అరుణ్ రంజాతో పాటు మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రఫీని జిల్లా కార్యదర్శీ శివంగారి సతీష్ గురువారం జిల్లా కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ, 12యేళ్ళ నరేంద్రమోదీ పాలనపై దేశవ్యాప్తంగా జెన్ జీ యువత ప్రశంసలు కురిపిస్తోందని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదాన్ని మనస్ఫూర్తిగా విశ్వసిస్తోందన్నారు. అందుకే యే రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బిజెపి ఘనవిజయం సాధిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో బొగ్గు కుంభకోణం జరిగితే మొట్టమొదటిగా స్పందించింది కేంద్రమంత్రి కిషన్ రెడ్డేనన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణా రాష్ట్రాన్ని 30యేళ్ళు వెనక్కి తీసుకెళ్ళాయని విమర్శించారు. ఎస్ఐఆర్ పై రెండు పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని అరుణ్ తీవ్రంగా ఖండించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, భారతీయ జనతా పార్టీపై దుష్ప్రచారం చేసినా 2029లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, నాయకులు గాదరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల జీతాల సకాల చెల్లింపుపై ప్రభుత్వానికి పాలాభిషేకం చేసిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జీతాలను వారి ఖాతాల్లో సకాలంలో జమ చేస్తుండటంపై హర్షం వ్యక్తం చేస్తూ, రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వానికి వినూత్నంగా పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ, కళాకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జీతాలను ప్రతి నెల ఎలాంటి ఆలస్యం లేకుండా ఒకటో తేదీన విడుదల చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల కళాకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని, జీవనోపాధి మరింత సులభతరం అవుతోందని అన్నారు.ప్రభుత్వం కళాకారుల పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఆకాంక్షించారు.దఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వంతడుపుల గణేష్, టీమ్ లీడర్ పొత్తూరి రాజు, సీనియర్ కళాకారులు ఎడమల శ్రీధర్ రెడ్డి, అకునూరి దేవయ్య, శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, గుగ్గిళ్ల పరశు రాములు, పూడూరి సంజీవ్, అనుముల శిరీషతో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు కళాకారులు పాల్గొని ప్రభుత్వానికి తమ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

# పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయాలి
-అమృత్ 2.0 పథకం కింద రూ.2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి
-జిల్లా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార కేంద్రంగా చెరువును తీర్చిదిద్దాలి

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-02 ( తెలంగాణ పత్రిక )

అమృత్ 2.0 పథకం కింద పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేస్తూ, జిల్లా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి మున్సిపాలిటీ 1వ వార్డులోని బంధంపల్లి చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను లిజిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి



తెలుసుకుని, చేపడుతున్న పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమృత్ 2.0 పథకం కింద రూ. 2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. చెరువు పరిసరాలను ప్రజలు సేదతీరే విధంగా అందంగా తీర్చిదిద్దడంతో పాటు, మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి జిల్లాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాంతినగర్ వైపు నుంచి సందర్శకులు సులభంగా చేరుకునేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, అవసరమైతే అదనపు నిధులు సమీకరించి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కులు, నడక మార్గాలు, విశ్రాంతి సదుపాయాలు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు.పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పరిశీలనలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య,రెవెన్యూ డివిజనల్ అధికారి బి. గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,1 వ వార్డు కౌన్సిలర్ శైలజ సుధాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత్‌కు టైటిల్

-భారత జట్టులో మెరిసిన పూడూరు యువకుడు ఇటబోయిన గోపాల్ యాదవ్

మేడ్చల్, జూలై 2(తెలంగాణ పత్రిక)

నేపాల్ రాజధాని ఖాట్మండులో జూన్ 27 నుంచి నిర్వహించిన తొలి ప్రతిష్ఠాత్మక దక్షిణాసియా రాక్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుత ప్రతిభ కనబర్చి ఛాంపియన్‌గా నిలిచింది. బుధవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్‌లో ఆతిథ్య నేపాల్ జట్టును ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. అంతకుముందు సెమీఫైనల్లో శ్రీలంకపై విజయం సాధించిన భారత జట్టు, ఫైనల్‌లోనూ ఆధిపత్యం చాటుతూ దక్షిణాసియా విజేతగా నిలిచింది. టోర్నమెంట్ విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ. 1 లక్ష నగదు బహుమతితో పాటు ప్రతి క్రీడాకారుడికి బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ విజేత భారత జట్టులో మేడ్చల్ మండలం పూడూరు గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు ఇటబోయిన గోపాల్ యాదవ్ సభ్యుడిగా ఉండటం పట్ల గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. గోపాల్ యాదవ్ సాధించిన ఈ ఘనత పూడూరు గ్రామానికే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని గ్రామస్తులు,




క్రీడాభిమానులు, శ్రేయోభిలాషులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపాల్ యాదవ్‌కు స్నేహితులు, గ్రామ పెద్దలు, క్రీడా అభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు విజయాన్ని అందించడమే కాకుండా యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా గోపాల్ యాదవ్ మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని భారతదేశానికి, తెలంగాణకు మరెన్నో విజయాలు అందించాలని,తన క్రీడా జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



# డ్రైనేజీ కోసం తవ్విన రోడ్డు.. ఏడాదిగా నరకయాతన







-ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన రహదారి
-ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు

(మేడ్చల్, జూలై 2 తెలంగాణ పత్రిక)

సెంట్రల్ డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం తవ్విన రహదారిని ఏడాది గడిచినా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలోని కీలక ప్రభుత్వ కార్యాలయాలకు, రైల్వే స్టేషన్‌కు, పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ ప్రధాన రహదారి ప్రస్తుతం భారీ గుంతలు, బురదతో ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి ద్వారా ప్రతిరోజూ ఎమ్మార్వో కార్యాలయం, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రభుత్వ గ్రంథాలయం, రైల్వే స్టేషన్‌తో పాటు సమీప గ్రామాలకు వెళ్లే వేలాది మంది ప్రజలు ప్రయాణిస్తున్నారు. అయితే డ్రైనేజీ పనుల కోసం తవ్విన అనంతరం రోడ్డును పునరుద్ధరించకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ గుంతల్లో నీరు నిలిచి బురదమయంగా మారుతోంది. దీంతో ద్విచక్ర వాహనదారులు జారి పడుతూ గాయాల పాలవుతుండగా, ఆటోలు, ఇతర వాహనాల రాకపోకలు కూడా తీవ్రంగా ఇబ్బందికరంగా మారాయి. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారిపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమవుతోందని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రహదారి పునరుద్ధరణ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు, వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మాచారెడ్డి సొసైటీ లో యూరియా

# గోలుమాల్ సొసైటీ లోనే 5 బస్తాల యూరియా పట్టివేత

కామారెడ్డి,జూలై 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలోని సింగిల్ విండో సొసైటీలో 5 బస్తాల అక్రమ నిల్వ యూరియా బస్తాలను సొసైటీ సొసైటీ పాలకవర్గం సభ్యులు అధికారులు ఒక రూమ్ లో తాళం తీసి చూడగా అందులో అక్రమంగా 5 బస్తాల యూరియా , తాటి పత్రాలు ,మిగతా విత్తనాల బస్తాలు నిల్వ ఉండటంతో పాలకవర్గం అధికారులు విచారణ చేపట్టారు. ఇందులో సెక్రటరీ, మరియు ఏఈఓ ల



పాత్ర ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరా ఆర తీయగా క్లర్క్ పద్మ వివరణ ఇస్తూ యూరియా బస్తాలు నిల్వ ఉండడానికి సెక్రెటరీ చంద్ర రెడ్డి కారణమని మరియు ఉన్న యూరియా బస్తాలు పంపిణీ చేయాలని ఏఈఓ పవన్ కు కోరగా ఎటువంటి సమాధానం చెప్పలేరని దీనికి నన్ను బలి చేసే సస్పెన్షన్కు గురి అయ్యానని ఆవేదన వ్యక్తపరిచారు. కావున యూరియా బస్తాల అక్రమ నిలువలపై చర్యలు చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని సొసైటీ పాలకవర్గ సభ్యులు అధికారులను కోరారు.


# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా గడ్డం వేణుగోపాల్ రెడ్డి ఎన్నిక

మాడుగులపల్లి// నల్గొండ//జూలై 2:(తెలంగాణ పత్రిక):-

మూడు నియోజకవర్గాల కలిసి ఉన్నటువంటి మాడుగులపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నాకు ఈ పదవిని ఏకగ్రీవంగా ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినీ ఆటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నలగొండ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్, మరియు అదే విధంగా నాకు నియామక పత్రం అందించినటువంటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మా ప్రియతమ నాయకులు బి.మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి కైలాష్ నేత కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కార్యకర్తల సమన్వయం చేసుకుంటూ అందరినీ కలుపుకొని



TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.
B. MAHESH KUMAR GOUD M.L.C.
President

30 June, 2026

ORDER

In consultation with Shri Punna Kailash Netha, President, Nalgonda District Congress Committee, the proposals for the appointment of Mandal / Town Presidents in Nalgonda Assembly Constituency of Nalgonda District has been approved, with immediate effect.

| Sl. No. | Name of the Mandal / Town | Name of the President |
|---|---|---|
| 1 | Thipparthy | Paduri Srinivas Reddy |
| 2 | Nalgonda Rural | Ganguta Saidulu |
| 3 | Kanagal | Gaddam Anup Reddy |
| 4 | Madugulapalli | Gaddam Venu Gopal Reddy |
| 5 | Nalgonda Town | Edla Srinivas Yadav |

We sincerely hope and trust you will strengthen the Congress party by striving hard and put in every nerve to build up the organization from grass-root level.

(B. MAHESH KUMAR GOUD, MLC)
President, Telangana Pradesh Congress Committee

ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తకు వెన్నంటి ఉండి ఎలాంటి అవసరాలు ఉన్న వారికి తీర్చేందుకు తన వంతు సహకారం అందిస్తానని వారు అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కనీసౌకర్యాలు లేక చెట్ల కిందే విద్యార్థుల భోజనాలు

**-ఇబ్బందులు పడుతున్నవంట పనివాళ్ల పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి**

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్**

మిర్యాలగూడ ప్రతినిధి//జులై2:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న సమయంలో విద్యార్థులు చెట్ల కిందనే భోజనాలు చేస్తున్న దృశ్యం అదేవిధంగా వంట పని వారికి సకాలంలో బిల్లులు రాక ఇబ్బంది పడుతున్న విషయాలు గురువారం నాడు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన సిపిఎం బృందానికి తారసపడ్డాయి. సిపిఎం ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక సిపిఎం నాయకులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న సమయం కావడం వల్ల విద్యార్థులు పాఠశాలలో పెట్టి భోజనాలను చెట్ల కింద కూర్చొని తింటూ అవస్థ పడుతున్న విషయాలు సిపిఎం బృందానికి



కనిపించాయి. వంట పనివారి వంటగది కి కప్పులు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. పాఠశాలలో సుమారు 350 మంది విద్యార్థులు ఉండగా వారికి సరిపడా ఉపాధ్యాయ బృందం ఉన్నప్పటికీ హిందీ బోధించే ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఆ సబ్జెక్ట్ నందు ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాఠశాల ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు అని వారంతా పేద వర్గాల చెందిన వారిని వారికి కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. డైనింగ్ హాల్ లేకపోవడం వల్ల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చెట్టు కింద కూర్చొని తింటున్నారని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అనేక మంది ఒక స్థాయిలో ఉన్నారని అలాంటి పాఠశాలలో కనీస సౌకర్యాలు లేకపోవడం విచారకర మన్నారు. వంట పని వారికి సకాలంలో పిల్లలు వారికిచ్చే 2000 రూపాయలు జీతం పెంచాలని అదేవిధంగా బడ్జెట్ను వెంటనే మంజూరు చేయాలని కోరినారు. పాఠశాలను సందర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరే పల్లి వెంకటే శ్వర్లు, సిపిఎం నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, జగదీష్ చంద్ర, రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, బ్రహ్మచారి, తదితరులున్నారు.

# రేణుక ఎల్లమ్మ నూతన దేవాలయం ప్రారంభోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

కోటగిరి తెలంగాణ పత్రిక జులై 2

కోటగిరి మండలంలోని ఎత్తొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రారంభోత్సవ వేడుకలు గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ సెట్కర్ రాష్ట్ర అగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ రేణుక ఎల్లమ్మ ఆలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ వేడుకల సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ.... గ్రామదేవతల కృప కటాక్షాలతోనే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. గ్రామాలలోని దేవతల ఆలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. హైదరాబాదులోని బోనాల



పండుగను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తుందన్నారు. ఎత్తొండలోని రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని నిర్మించి ప్రారంభోత్సవానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎల్లమ్మ తల్లి దీవెనలతో వర్షాలు పడి పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనంద ఉత్సవాలతో ఉండాలని ఆయన అన్నారు హైదరాబాదులోని దాన ప్రతిష్టాత్మక నిర్వహించే బోనాల పండుగకు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు స్థానిక సర్పంచులు శ్వేతా సూర్యకాంత్ వీరమని అర్జున్ ఉమ్మడి మండలాల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధు సాజీ పటేల్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ గౌడ సంఘ నాయకులు గంగాధర్ గౌడ్ శ్రీధర్ గౌడ్ నాయకులు జుబేర్ వివిధ గ్రామాల సర్పంచ్ లు మండల గీతా పనివార్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆస్పటల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్




**-ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి.**

**-విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.**

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 2

భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వారి హాజరు, విధుల నిర్వహణపై ఆరా తీశారు. ఆసుపత్రి సిబ్బంది ఎన్ని షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారో అడిగి



తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రసూతి వార్డులో చికిత్స పొందుతున్న మహిళల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. మూడు షిఫ్టుల్లో రోగులకు సేవలు అందిస్తున్నట్లు వైద్యులు వివరించారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవల నాణ్యత, మందుల లభ్యత, వైద్యులు, సిబ్బంది స్పందనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది అంకితభావంతో



పనిచేయాలని సూచించారు. రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట హాస్పటల్ సూపరింటెంట్ ఎం రాధా మోహన్, డిప్యూటీఎస్ఆర్ఎంఓ సీతారాం, ఆర్ ఎం ఓ చైతన్య, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యాధికారిని నియమించాలని వినతి పత్రం అందజేత



పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 02:

పశువైద్యాధికారి నియమించాలని పోతంగల్ మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ అజీజ్ కు స్థానిక పాడి రైతులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇక్కడున్న పశువైద్యాధికారి బదిలీపై వెళ్లడంతో పశువైద్య అధికారి లేకపోవడం వల్ల పాడి పశువులకు, గొర్రెలకు వైద్యం అందడం లేదని వాపోయారు. వెంటనే పశు వైద్యాధికారి నియమించాలని, ఉన్నత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓమన్న పటేల్, భజరంగ్ హన్మండ్లు ,మైత్రి గంగారం, గంధపు హన్మండ్లు, సుధాం సాయిలు, కిరణ్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా వ్యాసరచన పోటీలు

**-మంగళపర్తి జెడ్పీహెచ్ఎస్‌లో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్దుర్తి శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**





వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 02 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల పరిధిలోని మంగళపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వెల్దుర్తి శాఖ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, సామాజిక ప్రభావాలపై తమ అభిప్రాయాలను వ్యాసాల రూపంలో వెల్లడించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో అందజేశారు. అలాగే గత విద్యా సంవత్సరంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రశంసాపత్రాలు, బహుమతులతో సత్కరించి అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మొహర్ బేగం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్దుర్తి శాఖ మేనేజర్‌ను శాలువాతో సన్మానించి, విద్యార్థుల కోసం ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్మిట్ రూమ్‌లో షాకింగ్ ఘటన.. వేయించిన పల్లీల్లో బొద్దింక.. వినియోగదారుల ఆగ్రహం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 02, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఓ పర్మిట్ రూమ్‌లో గురువారం జరిగిన ఘటన వినియోగదారులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. మందు సేవించేందుకు వచ్చిన కొందరు వినియోగదారులు మంచింగ్‌గా వేయించిన పల్లీలు ఆర్డర్ చేయగా, వాటిలో వేయించిన బొద్దింక కనిపించడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.దీంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆహార పదార్థాల తయారీలో కనీస పరిశుభ్రతా ప్రమాణాలు కూడా పాటించడం లేదని ఆరోపించారు. ఇలాంటి నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో స్థానికంగా చర్చనీయాంశమైంది. ఇప్పటికే జిల్లాలో పలు హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో నాణ్యత, పరిశుభ్రతపై వరుసగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. సంబంధిత శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి, వాస్తవాలను నిర్ధారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.అయితే, ఈ ఘటనపై సంబంధిత పర్మిట్ రూమ్ యాజమాన్యం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. అలాగే ఆహార భద్రత శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

## నర్మెట ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

-వేద మంత్రోచ్ఛారణల మధ్య చిన్నారులతో అక్షరాలు దిద్దించిన ఉపాధ్యాయులు
-విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పెద్దల ఆశీస్సులు




నంగునూరు, జూలై 2(తెలంగాణ పత్రిక):
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీశ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ రజిత కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు త్రివిక్రమ శర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు. పిల్లలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తహసీన్ సుల్తానా, అర్షద్, సునీత, లలిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం రైతులకు శాపం

-యూరియా బుకింగ్ విధానంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు
-నిబంధనలు ఉల్లంఘించిన ఎరువుల దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలి
-కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి

నంగునూరు, జూలై 2(తెలంగాణ పత్రిక):



ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో యూరియా అందించాల్సిన సమయంలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి విమర్శించారు. నంగునూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులకు అందాల్సిన యూరియా పక్కదారి పడుతోందని ఆరోపించారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేర్యాల మండలంలోని విత్తన దుకాణాల్లో తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా పత్తి, మొక్కజొన్న విత్తనాల విక్రయం జరిగినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. ఆ దుకాణాల్లో విత్తనాల విక్రయాలను నిలిపివేయడంతో పాటు వాటి లైసెన్సులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూరియా బస్తాపై నిర్ణీత ధర కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులను దోపిడీ చేస్తున్న ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కో యూరియా బస్తాపై సుమారు రూ.1,701 సబ్సిడీ అందిస్తోందని అన్నారు. రైతులకు రూ.266కే యూరియా లభిస్తోందని చెప్పారు. అయినప్పటికీ కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయించడం అన్యాయమని పరకాల పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకుని యూరియా సరఫరాను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## పెద్ద కొడప్గల్ మండలంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

-లబ్ధిదారులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి , జూలై 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంపెద్ద కొడప్గల్ మండలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద పూర్తయిన ఒక ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి, కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణ నాణ్యతను పరిశీలించిన జిల్లా కలెక్టర్, లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ సహాయంపై ఆరా తీశారు. మిగిలిన గృహ నిర్మాణ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుకు త్వరగా అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సౌదీలో తెలంగాణ కార్మికుడి కన్నీటి గాథ..

ఉపాధి నిమిత్తం సౌదీ అరేబియా వెళ్లి, పన్నెండేళ్లుగా అక్కడే చిక్కుకుపోయిన తెలంగాణ వాసి చివరకు విగతజీవిగా స్వదేశానికి చేరుకున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన దుబ్బల దాసు అనే వ్యక్తి జూన్ 17న రియాద్‌లో గుండెపోటుతో మరణించాడు. భారత రాయబార కార్యాలయం, పలువురు సామాజిక కార్యకర్తల కృషితో అతడి మృతదేహాన్ని గురువారం ఇండిగో విమానంలో హైదరాబాద్‌కు తరలించారు. కోనరావుపేట గ్రామానికి చెందిన దాసు, సరైన నివాస అనుమతి పత్రాలు, పాస్‌పోర్ట్ లేకపోవడంతో గత పన్నెండేళ్లుగా స్వదేశానికి తిరిగి రాలేకపోయాడు. రియాద్‌లోనే ఉంటూ చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అతడికి భార్య, చదువుకుంటున్న కుమార్తె, కుమారుడు ఉన్నారు. దాసు మృతదేహాన్ని స్వదేశానికి పంపేందుకు సౌదీలోని భారత రాయబార కార్యాలయం, గల్ఫ్ వర్కర్స్ అసోసియేషన్ కమిటీ, సాటా ఈస్టర్న్ వంటి సంస్థలు సహకరించాయి. మహమ్మద్ ఫారూఖ్, అబ్దుల్ రఫిక్, రంజిత్, ముజమ్మిల్ వంటి సామాజిక కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకుని, అవసరమైన పత్రాలను సిద్ధం చేయించారు. ఎలైట్ ఫ్లైట్ ఫార్వార్డింగ్ సంస్థ ద్వారా మృతదేహాన్ని హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి తరలించారు.

# మంచు లింగ దర్శనానికి వేళాయె..

శివ నామస్మరణతో జమ్మూ కాశ్మీర్ మారుమోగిపోతోంది. లక్షలాది మంది భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పవిత్ర అమర్‌నాథ్ యాత్ర గురువారం (జూలై 02) ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. తెల్లవారుజామున 4:50 గంటలకు జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్' బేస్ క్యాంప్ నుండి యాత్రికుల తొలి బృందాన్ని జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తొలి విడతలో భాగంగా పహల్గామ్, బల్తాల్ మార్గాల ద్వారా ప్రయాణించేందుకు సుమారు 6,000 నుండి 7,000 మంది భక్తులు తరలివెళ్లారు. బేస్ క్యాంప్ అంతా 'బమ్ బమ్ భోలే', 'హర్ హర్ మహాదేవ్' అనే నామస్మరణలతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. బాబా బర్ఫానీ (మంచు శివలింగం) దర్శనం కోసం దేశం నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో బేస్ క్యాంప్‌లు కిక్కిరిసిపోయాయి. రెండు మార్గాల్లో పవిత్ర గుహ వైపు ప్రయాణంఈ ఏడాది అమర్‌నాథ్ యాత్ర జూలై 03 నుండి ప్రారంభమై ఆగస్టు 28 వరకు మొత్తం 57 రోజుల పాటు సాగనుంది. తొలి బృందంలో బయలుదేరిన భక్తులు రెండు మార్గాల ద్వారా పవిత్ర గుహకు చేరుకోనున్నారు. బల్తాల్ మార్గం ఇది సన్నని, కొండ మార్గం. ఈ మార్గం గుండా వెళ్లే భక్తులు జూలై 3వ తేదీన పవిత్ర గుహకు చేరుకుని బాబా బర్ఫానీని దర్శించుకుంటారు. ఇక పహల్గామ్ మార్గం సాంప్రదాయకమైన ఈ సుదీర్ఘ మార్గం గుండా ప్రయాణించే భక్తులు జూలై 4వ తేదీన పవిత్ర గుహకు చేరుకుంటారు. భక్తులు యాత్ర ప్రారంభ రోజుల్లోనే వెళితే, మంచు శివలింగంపూర్తి రూపంలో దర్శనమిస్తుందనే ఆశతో ఎంతో ఉత్సాహంగా అడుగులు వేస్తున్నారు.

**కట్టుదిట్టమైన భద్రత.. డ్రోన్లతో నిఘా!**

అమర్‌నాథ్ యాత్ర సురక్షితంగా, ప్రశాంతంగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం, జమ్మూ కశ్మీర్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. యాత్రా మార్గంతో పాటు జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) పొడవునా భారీగా భద్రతా బలగాలను మోహరించారు. సిసిటివి కెమెరాలు, అత్యాధునిక డ్రోన్ నిఘా మరియు నిరంతర గస్తీ ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. భక్తుల రక్షణే తమకు అత్యంత ప్రాధాన్యత అని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అధికారులు తెలిపారు. గత రికార్డులను బ్రేక్ చేస్తూ ఈ ఏడాది అత్యధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.. యాత్రికులందరూ బోర్డు జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 70 ఏళ్ల వయస్సులో ఇస్రో మాజీ సైంటిస్ట్ చింతకింది విఠల్ న్యాయవాదిగా ప్రస్థానం

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, సాధించాలనే సంకల్పం ఉంటే ఏ వయస్సులోనైనా కొత్త శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించారు ఇస్రో మాజీ సైంటిస్ట్ చింతకింది విఠల్ (70). సంవత్సరాల వయస్సులో ఆయన అఖిల భారత న్యాయవాదుల పరీక్ష లో ఉత్తీర్ణత సాధించి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుండి అధికారికంగా 'సర్టిఫికేట్ ఆఫ్ ప్రాక్టీస్' అందుకోవడం విశేషం. కలాం టీంలో ఇంజనీర్‌గా సేవలు: వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన చింతకింది విఠల్ (స్వర్గీయ గంగారాం చింతకింది కుమారుడు) గతంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ లో ప్రతిష్టాత్మకమైన బాధ్యతలు నిర్వహించారు. దేశ మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి నేతృత్వంలోని టీంలో సైంటిస్ట్‌గా పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. అంతరిక్ష రంగంలో దేశానికి ఎనలేని సేవలందించిన ఆయన,



పదవీ విరమణ తర్వాత సమాజానికి చట్టపరంగా సేవ చేయాలనే ఉద్దేశంతో న్యాయశాస్త్రం వైపు అడుగులు వేశారు. సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ స్ఫూర్తితో లావీ చేసినట్లు తెలిపారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తాను న్యాయశాస్త్రంలో ఉన్నత చదువులైన ఎల్ఎల్ఎమ్ (లావీ) పూర్తి చేసినట్లు చింతకింది విఠల్ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా తెలిపారు. రాపోలు భాస్కర్ గారి మార్గదర్శకత్వం, ఆయన సీనియార్టీ తదుపరి జీవితంలో చట్టంపై అవగాహన పెంచుకోవడానికి ఎంతో దోహదపడ్డాయని ఆయన పేర్కొన్నారు.

**బార్ కౌన్సిల్ గుర్తింపు**

ఈ క్రమంలోనే ఆయన 13 జూలై 2024 న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా (ఎన్రోల్‌మెంట్ నంబర్: TS/1209/2024) నమోదయ్యారు. అనంతరం, దేశవ్యాప్తంగా ప్రాక్టీస్ చేయడానికి లాయర్లకు తప్పనిసరి అయిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసి, 07 జనవరి 2026 న అధికారిక ప్రాక్టీస్ పత్రాన్ని సొంతం చేసుకున్నారు. 70 ఏళ్ల వయస్సులో, ఒక ఇంజనీర్‌గా మరియు ఇస్రో శాస్త్రవేత్తగా ఉండి కూడా, పట్టుదలతో న్యాయవాదిగా మారిన చింతకింది విఠల్ గారి ప్రస్థానం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ గారు అభినందనలు తెలిపారు.

# అయ్యో.. ఇలాంటోళ్ల మధ్యనా మనం బతుకుతున్నాం..?
# వృద్ధురాలి నగలపై కన్నేసి

తెలంగాణ పత్రిక ప్రతినిధి:
కరీంనగర్‌లో కూలీ పని పేరుతో ఓ వృద్ధురాలిని నమ్మించి తీసుకెళ్లిన దుండగుడు ఆమె ఒంటిపై ఉన్న బంగారు నగలు దోచుకుని వ్యవసాయ బావిలోకి తోసేశాడు. దాదాపు 24 గంటల పాటు బావిలోనే ప్రాణాల కోసం పోరాడిన ఆమెను స్థానికులు రక్షించగా, రాపిడో బుకింగ్, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు కరీంనగర్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుం ది. దాదాపు 24 గంటల పాటు వ్యవసాయ బావిలోనే చిక్కుకుంది ఓ వృద్ధురాలు. తన తల్లి కనిపించకుండా పోయిందని తనయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కూలీ పని ఉందని చెప్పి తీసుకెళ్లి.. వృద్ధురాలి ఒంటిపై ఉన్న నగలు దోచుకెళ్లి ఆమెను బావిలో తోసేయడం సంచలనంగా మారింది.లేబర్ అడ్డాలో కూలీకి పిలిచి... కరీంనగర్‌లోని కిసాన్‌నగర్‌కు చెందిన లక్ష్మీ అనే వృద్ధురాలు బుధవారం ఉదయం కూలి పని కోసమని టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్దకు చేరుకుంది. ఆమెను కొడుకు బైక్‌పై అక్కడ డ్రాప్ చేశాడు. అతడు వెళ్లిన కొద్దిసేపటి తరువాత ఓ వ్యక్తి వచ్చి కూలి పని చేసేందుకు రావాలని అడగగా ఇందుకు ఆమె సమ్మతించింది. వెంటనే రాపిడో బైక్ బుక్ చేసిన సదరు వ్యక్తి తిమ్మాపూర్ స్టేజ్ వద్ద డ్రాప్ చేయాలని సూచించాడు. మరో వాహనంపై రాపిడో బైక్‌ను ఫాలో అయిన అగంతకుడు తిమ్మాపూర్ స్టేజ్ వద్దకు చేరుకున్న తరువాత ఆమెను తన బైక్‌పై డైరీ మీదుగా నుస్తులాపూర్ సమీపంలోని పంట పొలాల్లోకి తీసుకెళ్లాడు. ఆ తరువాత ఆమెను బెదిరించిన అగంతకుడు ఆమె ఒంటిపై ఉన్న అర తులం బంగారు ఆభరణాలను లాక్కుని వ్యవసాయ బావిలోకి తోసేశాడు. లక్ష్మీకి ఈత రావడంతో ఆమె బావిలో ఈదుకుంటూ వేలాడుతున్న తాడును పట్టుకుని ప్రాణాలు దక్కించుకునే ప్రయత్నం చేసింది. ఈ విషయాన్ని గమనించిన అగంతకుడు ఆమె ఆసరాగా చేసుకున్న తాడును కూడా కోసేసి పరార్ అయ్యాడని చెప్తోంది. బావిలో దొరికిన మరో ఆసరా ఆధారంగా గురువారం ఉదయం వరకూ అందులోనే ఉండిపోయింది. గురువారం ఉదయం వ్యవసాయ బావి నుండి అరుపులు వినిపిస్తుండడంతో ఆమెను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి బయటకు తీశారు. అయితే, పనికి వెళ్లే ముందు నుస్తులాపూర్‌లో కూలీ పనికి వెలుతున్నానని కొడుక్కి కాల్ చెప్పింది లక్ష్మీ. మిస్సింగ్... బుధవారం కూలీ పని కోసం టవర్ సర్కిల్ లేబర్ అడ్డా వద్ద డ్రాప్ చేసిన తరువాత తన తల్లి కనిపించకుండా పోయిందని, కాల్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని ఆమె తనయుడు కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బుధవారం రాత్రి ఎఫ్ఐఆర్ జారీ చేసిన పోలీసులు ఆమె గురించి ఆరా తీయగా టవర్ లోకేషన్ నుస్తులాపూర్ ఏరియాలో ఉన్నట్టుగా తెలుస్తోందని పోలీసులు వివరించారు. గురువారం ఉదయం వ్యవసాయ బావిలో లక్ష్మీ ఉందన్న సమాచారం అందుకున్న కొడుకుతో పాటు కుటుంబ



సభ్యులంతా అక్కడకు చేరుకున్నారు.

**రాపిడో బుక్ చేయడంతో...**

కూలీ పని చేసేందుకు లక్ష్మీని తీసుకెళ్లేందుకు వచ్చిన అగంతకుడు రాపిడో యాప్ ద్వారా బైక్ బుక్ చేయడంతో పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకుని అగంతకుడిని గుర్తించే అవకాశాలు ఉన్నాయి. అలాగే సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా కూడా అగంతకుడిని గుర్తించేందుకు రంగంలోకి దిగినట్టు సమాచారం. టవర్ సర్కిల్ నుండి తిమ్మాపూర్ స్టేజ్ వరకు ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీ సేకరించినట్టయితే అసలు విషయం వెలుగులోకి రానుంది. అయితే వృద్ధురాలిని తీసుకెళ్లేందుకు రాపిడో యాప్ ద్వారా బైక్ బుక్ చేసిన అగంతకుడు ఆమెను తన వాహనంపై ఎందుకు తీసుకెళ్లలేదు..? తిమ్మాపూర్ స్టేజ్ వద్దకు చేరుకున్న తరువాత తన వాహనంపై తీసుకెళ్లి దోపిడీ చేసేందుకు ముందుగానే స్కెచ్ వేసుకుని ఉంటాడన్న అనుమానాం వ్యక్తం అవుతోంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143